విశాలాంధ్ర	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు రు.	4-70	5-00
3 నెలలకు	14-00	15-00
6 నెలలకు	28-20	30-00
సంవత్సరమునకు	56-40	60-00

చందా వివరాలు

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 20 పైసలు

VISALAANDHRA Phone No. 75301
ఉదయం
★ ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

సంపుటి 21 సంచిక 320
విజయవాడ 17-2-72 గురువారం
6 పేజీలు 15 పై.



ఆకర్షణీయమైన బొట్టుకు
కమల్ కుంకుమ
కళ్ళ భద్రతకు
కమల్ కాటుక
ఉత్పత్తిదార్లు: కమల్ ప్రాడక్ట్సు, ముక్తదాగ్, బొంబాయి-64

D03818

మాటల్లో విప్లవం, చేతల్లో విచ్ఛిన్నం

మార్క్సిస్టుల వాగాడంబరంపై శ్రీ రాజశేఖర్ నిశిత విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 16

మాటలలో విప్లవం, చేతలలో ప్రజాతంత్ర ఉద్యమాలను విచ్ఛిన్నం చేసే వైఖరిని అనుసరిస్తున్న మార్క్సిస్టు పార్టీ, తన విధానాలవల్లనే పూర్తిగా క్షీణించి పోగలదని కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు శ్రీ యన్. రాజశేఖరరెడ్డి నిన్న స్పష్టం చేశారు.

దివి తాలూకా కొజ గ్రామంలో నిన్న జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. కొజ గ్రామ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ శెట్టిభక్తుని నాయుడు అధ్యక్షత వహించారు.

మార్క్సిస్టుపార్టీ ఏ విధంగా నానాటికి క్షీణిస్తున్నదో శ్రీ రాజశేఖరరెడ్డి ఇలా తెలియజేశారు:

విప్లవానికి పరిపక్వ పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పి కమ్యూనిస్టు పార్టీ నుండి మార్క్సిస్టు పార్టీ చీలిపోయింది. సిసలైన కమ్యూనిస్టుపార్టీ తమదేనని యువకులకు భ్రమలు కల్పించింది. ఎక్కువమంది యువకులు ఆ పార్టీలో చేరారు.

ప్రతి ట్రేడ్ యూనియన్‌ను, రైతు, వ్యవసాయ కూలి, ఇతర సంస్థలను చీల్చుతూ పోయింది. చీలికయే తన విధానంగా పెట్టుకున్నది. తద్వారా ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని హాని కల్గించింది. ఎన్నికలలో పెద్దఎత్తున పాల్గొన్నది. దాని పార్టీ నాయకులలో కొందరు మంత్రులు కూడా అయ్యారు.

ఇదేమిటని యువకులు ప్రశ్నిస్తే విప్లవానికి పరిస్థితులు పరిపక్వం కాలేదన్నది. దానితో మార్క్సిస్టుపార్టీ నాయకత్వ ప్రగల్భాలను గుర్తించి ఎక్కువమంది పార్టీ నుండి పెద్దసంఖ్యలో వెళ్ళిపోయారు. దీనితో మార్క్సిస్టుపార్టీ బలం గణనీయంగా తగ్గిపోయింది.

భారత కమ్యూనిస్టుపార్టీ సరైన పంథాను అనుసరిస్తున్నది. ఇది మార్క్సిస్టుపార్టీపై ప్రభావాన్ని కలుగజేస్తున్నది. మార్క్సిస్టు పార్టీకి పెక్కుమంది నాయకులు, కార్యకర్తలు రాజీనామా చేస్తున్నారు. శ్రీయుతులు తమ్మిన పోతరాజు, ఎ. సన్యాసిరావు, రజబ్ ఆలీ, ఉప్పల మల్సూర్ లాంటి నాయకులు, పెక్కుమంది కార్యకర్తలు రాజీనామా చేశారు. కమ్యూనిస్టుపార్టీ దగ్గరకు వస్తున్నారు.

తాము సిసలైన కాంగ్రెసు వ్యతిరేకులమని చెప్పుకుంటున్న మార్క్సిస్టుపార్టీ నాయకులు ఆచరణలో కాంగ్రెసు వ్యతిరేక పార్టీలను ఓడించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. తమకు బలం లేకపోయినప్పటికీ కమ్యూనిస్టుపార్టీకి విజయావకాశాలున్న స్థానాలలో పోటీ పెట్టింది. "తన కళ్ళు రెండూ పోయినప్పటికీ ఎదుటివాని కన్ను ఒక్కటి పోయినా చాలు" అన్న రీతిగా వ్యవహరిస్తున్నది.

కాంగ్రెసును ఓడించదలంచే యువసేనా? వారి మాటలకు, చేతలకుగల తేడాను ఇది స్పష్టంగా తెల్పుతున్నది.

పీడిత ప్రజలకు తామే నిజమైన ప్రతినిధి అని చెప్పుకుంటున్న మార్క్సిస్టు పార్టీ ఆచరణలో ఏం చేసింది? పీడిత ప్రజల హక్కులకోసం ఏం పోరాటాలను నడిపింది? ఏ ఉద్యమాలను నిర్వహించింది?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

బలమైన ప్రతిపక్ష ఆవశ్యకత

రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షం వుండవలసిన అవశ్యకత గూర్చి తెలియజేస్తూ

(మిగతా 6వ పేజీలో)

మరో యిద్దరు ఇండిపెండెంట్లకు తోడ్పాటు

శ్రీ తమ్మారెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 16

మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి నియోజకవర్గంనుండి, కృష్ణాజిల్లా నూజివీడు నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్న ఇద్దరు ఇండిపెండెంటు అభ్యర్థులను కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తున్నట్లు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

వనపర్తి తాలూకా ఐక్యసంఘటన అభ్యర్థిగా, వనపర్తి నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్న డాక్టర్ బాలక్రిష్ణను కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్నది. పౌర సంఘటనద్వారా కళ్యాణనగరం వనపర్తి మునిసిపాలిటికి డాక్టర్ బాలకృష్ణ అధ్యక్షులు. పౌరసంఘటనలో కమ్యూనిస్టుపార్టీ భాగస్వామిపార్టీ.

నూజివీడు నియోజకవర్గంలో శ్రీ మాదాల వెంకటేశ్వరరావును కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తున్నది.

దీర్ఘకాలంగా ప్రగతిశీల ఉద్యమాలలో వీరిరువురు పాల్గొంటున్న దృష్ట్యా కమ్యూనిస్టుపార్టీ వారిని బలపరుస్తున్నదని శ్రీ తమ్మారెడ్డి ఆ ప్రకటనలో తెలియజేశారు.

రాజారామేశ్వరరావు మద్దతుతో వనపర్తి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థిపై డాక్టర్ బాలక్రిష్ణ పోటీ చేస్తున్నారు.

నూజివీడు జమీందార్ శ్రీ యం. ఆర్. అప్పారావుపై శ్రీ యం. వెంకటేశ్వరరావు పోటీ చేస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లాలో

తాపేశ్వరం, ఫిబ్రవరి 16

తూర్పు గోదావరి జిల్లాలో రాజోలు నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ బిక్కిన గోపాలకృష్ణను, పామర్రులో ఇండిపెండెంట్ శ్రీ మోరపురెడ్డి తాతారావును బలపర్చాలని తూర్పు గోదావరి జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది.

ఈ విషయాన్ని తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టు కార్యవర్గ సభ్యులు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు తెలిపారు.

శ్రీ బిక్కినకు అనుకూలంగా ముగ్గురు ఉపసంహరణ

రాజోలులో కమ్యూనిస్టు పార్టీ తోడ్పాటుతో పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ బిక్కిన గోపాలకృష్ణకు అనుకూలంగా పోటీనుండి మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ కానేటి మోహనరావు, శ్రీ రాపూరి పద్మనాభం, శ్రీ దోసపాటి వరసింహారావులు ఉపసంహరించుకుంటున్నట్టు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు తరపున పోటీ చేస్తున్న ప్రజావ్యతిరేకి, దేవాదాయధర్మాదాయమంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజును ఓడించవలసిందిగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టు కార్యకర్తలపై కాంగ్రెసు గూండాలదాడి

హైదరాబాద్, ఫిబ్రవరి 16

ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ ప్రాంతంలో గతరాత్రి కమ్యూనిస్టు కార్యకర్తలు గోడలపై నినాదాలు రాస్తుండగా, 20 మంది కాంగ్రెసు గూండాలు లాఠీలతో, ఇనుప కడ్డీలతో వారిపై దాడి చేసి విచక్షణారహితంగా కొట్టారు.

ఎస్. కృష్ణ అనే అతని నాయకత్వాన కాంగ్రెస్ గూండాలు దాడి చేశారు. దాడిలో శ్రీయుతులు రాజయ్య, ఓబుల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రహీమ్, ఎల్లం అనే కమ్యూనిస్టు కార్యకర్తలకు దెబ్బలు తగిలాయి. శ్రీ రాజయ్య, ఓబుల్‌రెడ్డికి బలమైన గాయాలు తగిలాయి. వారిని ఆసుపత్రిలో చేర్చారు.

ఖండన

కమ్యూనిస్టు కార్యకర్తలపై దాడిచేసిన కాంగ్రెస్ గూండాల చర్యను ఖండిస్తూ ఎమ్. ఎల్. సి. శ్రీ కె. ఎల్. మహేంద్ర, ముషీరాబాద్ నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎమ్. ఎ. రజాక్‌లు నేడొక సంయుక్తపత్రికా ప్రకటన విడుదల చేశారు.

పాలక పార్టీ గూండాలు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే ఉత్తరోత్తరా జరగబోయే పరిణామాలకు శ్రీ అంజయ్య, ఆయన పార్టీ బాధ్యత వహించవలసి వస్తుందని ఆ ప్రకటనలో వారు హెచ్చరించారు.

కాంగ్రెస్ గూండాలపై తీవ్ర చర్యలు తీసుకొని ఇలాంటి చర్యలు మళ్ళీ జరక్కుండ చూడవలసిందిగా వారు పోలీసులను కోరారు.

తెలంగాణాకు జరిగిన అన్యాయానికి కాంగ్రెసే కారణం

హైదరాబాద్, ఫిబ్రవరి 16

తెలంగాణా ప్రాంతానికి జరిగిన అన్యాయానికి భూస్వాములు, పెట్టుబడిదారులు, గుత్త పెట్టుబడిదారులతో కూడిన కాంగ్రెస్సే కారణమని శాసనమండలి కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. యల్. మహేంద్ర విమర్శించారు.

ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా "అంజలి టాకీస్" వద్ద నిన్న జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం, దారిద్ర్యం పెరిగి పోతున్నదని, దీనికంతటికీ కాంగ్రెస్

(మిగతా 2వ పేజీలో)

భారత్ రాయబారిచే నియామక పత్రాల సమర్పణ

ఢాకా, ఫిబ్రవరి 16

బంగ్లాదేశ్‌లో భారత్ రాయబారిగా నియమించబడిన శ్రీ సుబిమల్‌దత్ యీ రోజు తన నియామక పత్రాలను బంగ్లాదేశ్ అధ్యక్షుడు అబూ సయ్యద్ చౌదరికి సమర్పించారు.

ఈ రోజు ఉదయమే శ్రీ దత్ ఇక్కడకు వచ్చారు. బంగ్లాదేశ్ అధ్యక్షునికి రాయబారి నియామక పత్రాలను సమర్పించిన మొదటి విదేశీరాయబారి శ్రీ దత్.

రాష్ట్రాభివృద్ధిలో కాంగ్రెస్ ఘోరవైఫల్యాలు

పాలకపార్టీని ఓడించి గుణపాఠం చెప్పాలని

ఆదిలాబాదసభలో డాక్టర్ గౌడ్ ఉద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 16

ఆంధ్రప్రదేశ్ ప్రగతిని, అభివృద్ధిని సాధించటంలో విఫలమైన కాంగ్రెసుకు తగిన బుద్ధిచెప్పాలని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆదిలాబాద్ పట్టణంలో ఒక పెద్ద బహిరంగసభలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రచారాన్ని ఫిబ్రవరి 9న ఆయన ప్రారంభించారు.

ఆదిలాబాద్ నియోజకవర్గంనుండి కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ డి. శంకర్ బహిరంగ సభకు అధ్యక్షత వహించారు.

డాక్టర్ గౌడ్ ప్రసంగిస్తూ ఇతర రాష్ట్రాలలో మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు సిద్ధాంత ప్రాతిపదికపై చీలలేదన్నారు. మన రాష్ట్రంలో కాంగ్రెసు స్వార్థపరశక్తులకు, ఫ్యూడల్ శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. భూసంస్కరణల పేరుతో కాంగ్రెసు గత 25 సంవత్సరాలుగా మోసం చేసింది.

ఇప్పుడుసంస్కరణలు చేసేందుకుసుస్థిరత అనే నినాదంతో ప్రజలముందుకు వచ్చింది. 25 సంవత్సరాలుగా అది సుస్థిరతను అనుభవిస్తూనే వున్నది. వాస్తవం చెప్పాలంటే అవసరమైనదానికన్నా ఎక్కువ మెజారిటీని అనుభవిస్తున్నది. శాసనసభలో కాంగ్రెసు మెజారిటీ తగ్గించి కమ్యూనిస్టు ప్రతిపక్షాన్ని పెంచండి"

రాష్ట్రకమ్యూనిస్టు సమితికార్యవర్గసభ్యుడు శ్రీ సుధాకర రెడ్డి ప్రసంగిస్తూ మనరాష్ట్రంలో కాంగ్రెసు భూస్వాములకు, ఫ్యూడల్ శక్తులకు, బడా వ్యాపారులకు, అభివృద్ధి నిరోధక శక్తులకు, నిలయంగా వున్నదన్నారు. రాష్ట్రంలో గత రెండున్నర దశాబ్దాలుగా అవినీతి, దుష్పరిపాలన కాంగ్రెసుకు మారు పేరు అయ్యాయన్నారు.

ఆంధ్రప్రదేశ్ అవతరించినప్పటి నుండి అధికారంలో వున్నది కాంగ్రెసు. తెలంగాణాకు జరిగినఅన్యాయాలకు కాంగ్రెసుపూర్తి బాధ్యత వహించ వలసివుంటుంది.

చెన్నారెడ్డి, నూకల, కొండాలక్ష్మణ్, వి. బి. రాజులాంటి తెలంగాణా కాంగ్రెసు నాయకులు యీ అన్యాయాలకు బాధ్యులు. ప్రజలముందు యిందుకు నేరస్థులుగా వుండవలసినది యీ నాయకులేగాని యితర ప్రాంత ప్రజలుకాదు. ప్రత్యేక తెలంగాణావలన నిరుద్యోగం పరిష్కారం కాదు. పెట్టుబడిదారీఆర్థికవిధానం కాలంచెల్లిన భూ సంబంధాలను కాంగ్రెసు అనుసరిస్తున్న ఫలితమే యీ నిరుద్యోగం.

యువకులు యీ విషయాలను అర్థం చేసుకొని ప్రాంతీయ దురహంకార ఉద్యమాలను విసర్జించవలసిందిగా కోరుతున్నాను. కాంగ్రెసును ఓడించేందుకు కమ్యూనిస్టు ప్రతిపక్షాన్ని పెంచేందుకు ముందుకు రావలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రసమైక్యతకోసం కమ్యూనిస్టుపార్టీ గట్టిగా నిలిచింది. సమాన అభివృద్ధి జరగాలని, తెలంగాణాతోపాటు వెనుకబడిన అన్నిప్రాంతాలకు న్యాయం జరగాలని కమ్యూనిస్టుపార్టీ పోరాడుతుంది", అని శ్రీ సుధాకరరెడ్డి అన్నారు.

ఇజ్రాయిల్‌తో అమెరికా కుమ్మక్కు

అన్వర్ సాదత్ విమర్శ

కైరో, ఫిబ్రవరి 16

పశ్చిమాసియా సమస్యను పరిష్కరించటంలో ఆలస్యం జరిగిపోతున్నదని, మానవ ఓర్పుకుకూడా ఒక పరిమితమంటూ వున్నదని ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ నేడిక్కడ అన్నారు.

అరబ్ సోషలిస్టు యూనియన్ సమావేశంలో మాట్లాడుతూ అసహనస్థితికి చేరుకున్నామని ఆయన అన్నారు. ఓర్పుకోల్పోవటం సహజమేనని పేర్కొన్నారు.

ఇజ్రాయిల్‌తో అమెరికా కుమ్మక్కైందని విమర్శించారు. పశ్చిమాసియా సంక్షోభంలో ఇజ్రాయిల్ అనుసరిస్తున్న వైఖరినే అవలంబించే తీవ్రస్థాయికి వాషింగ్టన్ చేరుకున్నదన్నారు.

ఇజ్రాయిల్‌తోకలిసి అమెరికా కూడ కుట్రలో పాల్గొన్నదని విమర్శించారు.

శాంతియుత పరిష్కారానికి సహాయకమైన ప్రాతిపదికగా ఐక్యరాజ్య సమితి తీర్మానం అమలుకు అమెరికా అడ్డగించింది.

ఐక్యరాజ్య సమితి మధ్యవర్తి డాక్టర్ గున్నార్ జారింగ్ ప్రయత్నాలు కొనసాగకుండా అమెరికా చేసింది. అంతేకాక పశ్చిమాసియా సంక్షోభంపై అగ్రరాజ్యాల చర్చలనుకూడ [illegible] చేసింది.

ఆఫ్రికా ఐక్యత సంస్థ శాంతియుత పరిష్కారానికై తీసుకున్న చొరవలనుకూడ అమెరికా అడ్డం కొట్టిందన్నారు.

ఈక్వెడార్‌లో సైనిక తిరుగుబాటు

అధ్యక్షులు ఇబ్బారా పలాయనం

క్విటో (ఈక్వెడార్), ఫిబ్రవరి 15

ఈక్వెడార్ సైనిక ప్రభుత్వం అధ్యక్షుడు డాక్టర్ జోసెమారియా వెలాస్కో ఇబ్బారా నిన్నరాత్రి జరిగిన సైనిక తిరుగుబాటులో పదవీభ్రష్టులయ్యారు.

ఈ తిరుగుబాటుకు సైనిక ప్రధానాధికారి బ్రిగేడియర్ జనరల్ గులెర్మో రోడ్రిగెజ్‌లారా నాయకత్వం వహించారు.

దేశ అధ్యక్ష పదవిని ఆయనే వహించనున్నారని ఈక్వెడార్ సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

పదవీభ్రష్టుడైన ఇబ్బారా ఒక సైనిక విమానంలో పారిపోయాడు. ఆయన అర్జెంటైనాలో ప్రవాసం గడుపుతారని అంతకుముందు ప్రకటించబడింది.

ఇబ్బారా 1968లో ఐదవసారి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. అంతకుముందు మూడు సార్లు ఆయనపై తిరుగుబాటు జరిగింది. 1970లో ఆయన నిరంకుశాధికారాలు చేపట్టారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

వచ్చే ఐదు సంవత్సరాలలో మరో 177 లక్షల కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు వీలు కల్పించే పథకాన్ని కేంద్ర ఇరిగేషన్, విద్యుత్ మంత్రిత్వశాఖ ప్రస్తుతం పరిశీలిస్తున్నది.

భారతపాక్ యుద్ధంలో అణుయుద్ధానికి అమెరికా కుట్ర

న్యూయార్క్, ఫిబ్రవరి 6

భారత-పాకిస్తాన్ యుద్ధ కాలంలో అణ్వస్త్ర యుద్ధాన్ని ప్రారంభించటానికి కూడా అమెరికా తెగించిందని ప్రముఖ అమెరికన్ పాత్రికేయుడు జాక్ ఆండర్సన్ బట్టబయలు చేశారు.

వైట్‌హౌస్ రహస్య పత్రాల ఆధారంగా ఆయన ఇదివరకు అనేక రహస్యాలు బయటపెట్టిన విషయం పాఠకులకు విదితమే.

భారత్‌కు వ్యతిరేకంగా అమెరికా అణ్వస్త్ర యుద్ధానికి కూడా సమకట్టింది అని ఆయన పత్రికా గోష్టిలో తెలిపారు. భారత్-పాక్ యుద్ధంలో అమెరికా ఎంతవరకు తెగించిందో అమెరికన్ ప్రజలకు తెలియనివ్వకుండా నిక్సన్ అతని అనుచరులు మోసం చేసేందుకు ప్రయత్నించారు.

బంగాళా ఖాతంలోకి అమెరికా పంపిన దళాలకు సోవియట్ నౌకలపై క్రూర చర్యలు జరపాల్సిందిగా కూడా నిక్సన్ ఆదేశించాడు. ఈ విషయాన్ని కూడా ప్రజలకు చెప్పకుండా మోసగించారు అని ఆండర్సన్ వెల్లడించారు. తానిదివరకు వెల్లడించిన అనేక రహస్యాలతో 'ఆండర్సన్ పేపర్స్' అనే పుస్తకాన్ని ప్రచురిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

సెకండరీ ఎయిడెడ్ స్కూళ్ళకు

జనవరినెల గ్రాంటు విడుదలకాని స్థితి

హైదరాబాద్, ఫిబ్రవరి 16

సెకండరీ ఎయిడెడ్ స్కూళ్ళకు 1972 జనవరినెల గ్రాంటులను రాష్ట్ర ప్రభుత్వం [illegible] విడుదల చేయలేదని తెలుస్తున్నది.

ఏనిధులనుండి గ్రాంటులను విడుదలచేయాలో ఆ నిధులు ప్రభుత్వానికి లేనట్లు, యీ నిధులను మంజూరు చేసేందుకు నూతన శాసనసభ బడ్జెట్‌ను ఆమోదించవలసి వుంటుందని ఎయిడెడ్ సెకండరీ స్కూళ్ళ ప్రతినిధి ఒకరు నేడు తెలిపారు.

పేదవారైన స్కూలు ఉపాధ్యాయులు ఏప్రిల్ వరకు జీతాలుకొరకు ఎదురు చూడవలసిన పరిస్థితిఏర్పడినదని ఆయనఅన్నారు.

ధరలు విపరీతంగావున్న యీ రోజులలో జీతాలు లభించకపోతే టీచర్లు ఎదుర్కొనే దారుణపరిస్థితులను గమనించాలని యీ ప్రతినిధి కోరారు.

యస్. టి. యు. సమన్వయ సంఘం ఫిబ్రవరి 24న పరిశీలించగలదని ముఖ్యమంత్రి ప్రకటించారని, అదే సమయంలో సెకండరీ ఎయిడెడ్ స్కూళ్ళకు చెందిన గ్రాంట్లను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

కృష్ణార్పణం!

హైదరాబాద్, ఫిబ్రవరి 16

హిందువుల పండగల్లో నైవేద్యం దేవునిముందు పెట్టి భగవదర్పితం అని రెండు నిమిషాలు కళ్ళు మూసుకుని. తరువాత నైవేద్యం తామే తీసుకోవటం అలవాటు.

అయితే మన కాంగ్రెసు నాయకులు కోటానుకోట్ల ప్రజాధనాన్ని "ప్రజార్పణం" అని రెండుకళ్ళు మూసుకుని పంతం పెట్టుకుని తామే "ప్రజా ప్రతినిధులు" గనక తామే భోం చేస్తున్నారు.

ఆదిలాబాద్‌లో జరిగిన బహిరంగసభలో రాష్ట్ర కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి డాక్టర్ రాజబహదూర్ గౌడ్ పై విధంగా చమత్కరించారు.

మధ్యప్రదేశ్‌లో 60మంది బహిష్కరణ

కాంగ్రెసు నుండి

భోపాల్, ఫిబ్రవరి 16

మధ్యప్రదేశ్ శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న అధికార అభ్యర్థులను వ్యతిరేకిస్తున్నందుకు 15 మంది శాసన సభ్యులతో సహా మొత్తం 60 మంది తిరుగుబాటు కాంగ్రెసు వాదులను కాంగ్రెసు పార్టీ నుండి 6 సంవత్సరాల పాటు బహిష్కరించారు.

రాష్ట్ర కాంగ్రెస్ అడ్‌హాక్‌కమిటీ అధ్యక్షులు శ్రీ శంకర్‌లాల్ తివారి నేడిక్కడ పై విషయాన్ని తెలియజేశారు. ఈ 15 మంది శాసనసభ్యులకు పార్టీ టిక్కెట్లు తిరస్కరించబడ్డాయని చెప్పారు. వీరిలో అయిదుగురు [illegible].

పశ్చిమ బెంగాల్ ఎన్నికల రంగం

ప్రజాతంత్ర సంఘటనకు అనుకూల పరిస్థితి

కలకత్తా, ఫిబ్రవరి 16

పశ్చిమ బెంగాల్‌లో నామినేషన్ల ఉపసంహరణ గడువు ఫిబ్రవరి 14తో ముగిసింది. ప్రస్తుతం ఎన్నికల రంగం స్పష్టంగా ఉంది.

ఈసారి పశ్చిమబెంగాల్ ప్రజల ప్రధాన సమస్య ప్రగతిశీల, సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవటమే.

1971 ఎన్నికలతో పోలిస్తే, ఈ సారి ఎన్నికల్లో మొత్తం మీద తక్కువ మంది అభ్యర్థులే పోటీచేస్తున్నారు. ఇది ఒక విధంగా ప్రజల వాంఛను ప్రతిబింబిస్తున్నదనే చెప్పవచ్చు. ఈ దఫా 280 శాసన సభా స్థానాలకు మొత్తం 900 మంది కంటె తక్కువ మందే పోటీచేస్తున్నారు. పోయిన దఫా 277 స్థానాలకు మొత్తం 1385 మంది పోటీచేశారు. పోయిన దఫా మూడు నియోజకవర్గాల అభ్యర్థులు హత్య చేయబడ్డారు. ఆ కారణంగా ఆ నియోజకవర్గాల ఎన్నికలు వాయిదా పడ్డాయి.

ఈ దఫా, కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలతో ఏర్పాటైన ప్రగతిశీల ప్రజాతంత్ర సంఘటనకూ, మార్క్సిస్టుపార్టీ నాయకత్వాన 7 పార్టీలతో ఏర్పాటైన సంఘటనకూ మధ్య ప్రధానమైన పోటీ ఉంటుంది.

ప్రగతిశీల ప్రజాతంత్ర సంఘటన మొత్తం 278 స్థానాలకు పోటీ చేస్తున్నది. కాంగ్రెసు పార్టీ 237 స్థానాలకు, కమ్యూనిస్టు పార్టీ 41 స్థానాలకు పోటీ చేస్తున్నది. పోతే మిగతా రెండు స్థానాలలో ఒక స్థానంలో ఇండిపెండెంటు అభ్యర్థిని, మరో స్థానంలో పి. ఎస్. పి. అభ్యర్థిని ప్రగతిశీల ప్రజాతంత్ర సంఘటన బలపరుస్తున్నది. రద్దయిన శాసన సభ స్పీకర్ శ్రీ అపూర్వలాల్ మజుందార్ (ఇండి) అభ్యర్థిత్వాన్ని బాగ్దా (24 పరగణాల జిల్లా) నియోజకవర్గంలోనూ, మిడ్నపూర్ జిల్లాలోని దక్షిణ కొంటాయ్ నియోజకవర్గంలో శ్రీ సుధీర్ దాస్ (పి.ఎస్.పి.) అభ్యర్థిత్వాన్ని ప్రగతిశీల ప్రజాతంత్ర సంఘటన బలపరుస్తున్నది.

మార్క్సిస్టుపార్టీ నాయకత్వాన ఉన్న సంఘటన 280 స్థానాలకు పోటీ చేస్తున్నది. మార్క్సిస్టుపార్టీ 221 నియోజక వర్గాలకు, ఆర్. ఎస్. పి. 17 స్థానాలకు, ఎస్.యు.సి. 13 స్థానాలకు, ఆర్. సి. పి. ఐ. 8 స్థానాలకు, మార్క్సిస్టు ఫార్వర్డ్ బ్లాక్ 5 స్థానాలకు, డబ్ల్యు. పి. 8 స్థానాలకు, బిప్లవీ బంగ్లా కాంగ్రెస్ 3 స్థానాలకు పోటీ చేస్తున్నాయి. మిగతా 10 స్థానాలకు ఫార్వర్డు బ్లాక్ పోటీ చేస్తున్నది. ఈ స్థానాల పోటీ విషయమై మార్క్సిస్టుపార్టీ, ఫార్వర్డు బ్లాక్‌లు సీట్ల సర్దుబాటు చేసుకున్నాయి.

పోతే ఎన్నికల్లో సిండికేట్ నాయకత్వాన కొన్ని మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలు సంఘటనగా ఎన్నికల రంగంలోకి వచ్చాయి.

బంగ్లా కాంగ్రెస్‌లోని సుశీల్ ధారా గ్రూపు, ఎస్.ఎస్.పి., ఇండియన్ [illegible] లీగ్‌లనుంచి చీలిపోయిన గ్రూపులు ఈ సంఘటనలో ఉన్నాయి.

ఎస్. ఎస్. పి., జనసంఘ్, ముస్లింలీగ్ వర్గాలు బహిరంగంగా ఎలాంటి ఎన్నికల పొత్తు పెట్టుకోకుండా సొంతంగానే పోటీ చేస్తున్నాయి. కానీ ఆ పార్టీలు రహస్య పొత్తు పెట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే.

పశ్చిమ బెంగాల్ రాజకీయ రంగంలో తలెత్తిన కొత్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల సంఘటన ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నది. గత సంవత్సరం మధ్యంతర ఎన్నికలు ముగిసిన తర్వాత ఆవిర్భవించిన నూతన పరిస్థితుల ప్రాతిపదికపై ఉభయ పార్టీలు సంఘటన రూపొందించుకున్నాయి.

పోయిన దఫా కాంగ్రెస్ నాయకత్వాన ఏర్పాటైన ప్రజాతంత్ర సంఘటనలో కమ్యూనిస్టుపార్టీ భాగస్వామ్య పార్టీగా వుంది. ప్రజాతంత్ర సంఘటన ప్రభుత్వం అధికారంలో కొద్ది కాలంపాటు మాత్రమే ఉన్నప్పటికీ కొన్ని ప్రాముఖ్యమైన చట్టాలను ప్రవేశ పెట్టింది. గ్రాట్యుటీల చెల్లింపు చట్టం, మిల్లుల మూసివేతకు ముందు యజమానులు మూడు మాసాల నోటీసు జారీ చేయాలనే చట్టం వగైరాలు ఆ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం అందరకు తెలిసిందే. అయితే కమ్యూనిస్టుపార్టీ మంత్రివర్గంలో పాల్గొనలేదు.

ప్రజాతంత్ర సంఘటన ప్రభుత్వ

(మిగతా 6వ పేజీలో)

మేడారంలో సైకిళ్ళపై కార్మికుల ప్రచారం

కరీంనగర్, ఫిబ్రవరి 16

మేడారం నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ రాజలింగం ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని రెండు వందల మంది కార్మికులు నిర్ణయించారు.

గోదావరి ఖనిలో మేడారం నియోజకవర్గ కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యకర్తల నుద్దేశించి ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సభ్యులు డాక్టర్ వెంకటరామారావు ప్రసంగించారు. సైకిళ్ళపై తిరిగి పనిచేసేందుకు రెండువందలమంది కార్మికులు తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు.

ఎన్నికల నిధికి విరాళాలు యివ్వవలసిందిగా శ్రీ వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ప్రతి యింటికివెళ్ళి పార్టీ కార్యకర్తలు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

గుంటూరుజిల్లాలో రచ్చకెక్కిన కాంగ్రెస్ ముఠా కీచులాటలు

పరిశీలకుడు వేదాంతరావు అంగీకారం

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, ఫిబ్రవరి 16

గుంటూరుజిల్లాలో కొన్ని నియోజక వర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా కొందరు కాంగ్రెసు నాయకులు ప్రచారం చేస్తున్నారని పరిశీలకునిగా నియమించబడిన శ్రీ వేదాంతరావు అంగీకరించారు.

తమకు యీ ఫిర్యాదులు ముఖ్యంగా తెనాలి, వేమూరు, రేపల్లె, కూచినపూడి, వినుకొండ, బాపట్ల, పొన్నూరు నియోజక వర్గాలనుంచి అందినట్లు పరిశీలకులు శ్రీ బి. వేదాంతరావు తెలియచేశారు.

ఇందుకు కారణాలు, అనేక సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో వారసత్వంగా కొనసాగుతూ వస్తున్న ముఠాకోరుతనం, మంత్రివదవులపై మోజు అని కూడా కాంగ్రెస్ పరిశీలకునిగా వచ్చిన శ్రీ వేదాంతరావు పాత్రికేయులకు స్పష్టీకరించారు.

గుంటూరు ఒకటి నియోజకవర్గంలో ముఖ్యంగా కాపు కులస్థులలో కాంగ్రెసు అభ్యర్థి ఎన్నికపై అసంతృప్తి ఎక్కువగా వున్నదని తమకు స్పష్టమైనదని శ్రీ వేదాంతరావు అన్నారు.

ఒకరిద్దరు జిల్లాలోని కాంగ్రెసు అగ్ర నాయకులపైన, మరికొందరు కార్యకర్తలపైన క్రమశిక్షణా చర్యలు గైకొనవలసి కాంగ్రెసు అధిష్టానవర్గానికి తాము పరిశీలకునిగా నివేదిక సమర్పిస్తానని కూడా తెలియ చేశారు.

మరో పన్నెండు మంది బహిష్కరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 16

మరో పన్నెండుమంది తిరుగుబాటు కాంగ్రెసు వాదులను పార్టీ నుండి ఆరు సంవత్సరాలపాటు బహిష్కరిస్తున్నట్లు అడ్‌హాక్ సి. సి. సి. నేడు ప్రకటించింది.

దీనితో యిప్పటివరకు 195 మందిని పార్టీనుండి బహిష్కరించారు

ఈ రోజు బహిష్కరించబడినవారిలో శాసనసభ్యులు శ్రీ కటారి మునిస్వామి వున్నాడు.

బంగ్లాదేశ్‌ను సింగపూర్ గుర్తింపు

సింగపూర్, ఫిబ్రవరి 16

బంగ్లాదేశ్‌ను గుర్తించాలని సింగపూర్ నేడు నిర్ణయించింది.

సోవియట్ సైనిక పాటవం, అమెరికా రక్షణ మంత్రి కంగారు : చైనావల్ల ప్రమాదంలేదని వార్షిక నివేదికలో వెల్లడి

వాషింగ్టన్, ఫిబ్రవరి 15

ఇదివరకు ఊహించిన దానికన్నా సోవియట్ అణ్వస్త్ర శక్తి అతివేగంగా పెరిగిపోతున్నదని అందువల్ల అమెరికా కూడా మిసైలీలను మరింతగా పెంచుకోవాలని అమెరికాకాంగ్రెసులో మాట్లాడుతూ అమెరికా రక్షణ మంత్రి మెల్విన్ లాయర్డ్ [illegible].

రక్షణ శక్తిపై వార్షిక నివేదిక విషయాలు ఆయన పై విధంగా చెప్పారు. అందువల్ల అమెరికా రక్షణ శక్తిని మరింత పెంచడానికి భారీ ఎత్తున నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

దౌత్యరీత్యాగాని, రాజకీయంగా గాని సోవియట్ రక్షణశక్తి అటు భూమిపైన, ఇటు సముద్రంలోను అమెరికాకన్నా పెరిగిపోవటాన్ని అనుమతించకూడదు అని ఆయన నివేదికలో పేర్కొన్నారు.

సోవియట్ యూనియన్‌కు ఖండాంతర విధ్వంసక మిసైలీలు మొత్తం 1510 ఉన్నాయనీ అమెరికాకు 1054 మాత్రమే ఉన్నాయనీ ఆయన వాపోయారు. అమెరికాకు 656 అణు జలాంతర్గాములు ఉన్నాయని సోవియట్‌కు ప్రస్తుతం 580 సబ్‌మెరైన్‌లు మాత్రమే ఉన్నప్పటికీ, ఆ శక్తిని సోవియట్ త్వరగా పెంచుకుంటున్నదని అనతికాలంలోనే అమెరికాతో సమానస్థాయికి చేరుకుంటుందని ఆయనన్నారు.

అమెరికా బాంబర్ యుద్ధవిమానాలు 560 నుండి 531 కు పడిపోగా సోవియట్ భారీ బాంబర్‌లు పెరుగుతున్నాయన్నారు.

చైనా శక్తి

చైనా, సోవియట్‌తోపాటు ఆసియాలో అనేక ప్రాంతాలను సరాసరి ధ్వంసం చేయగల మిసైలీలను కల్గివుందని లాయర్డ్ తన నివేదికలో తెలిపారు.

3 వేల నాటికల్ మైళ్ళ శక్తిగల ఖండాంతర విధ్వంసక మిసైలీలు చైనాకున్నాయని మొత్తం సోవియట్‌లో ఏ ప్రాంతాన్నైనా నాశనం చేయగల శక్తికి 1975 నాటికి చైనా చేరుకుంటుందని ఆయనన్నారు.

అయితే చైనానుండి అమెరికాకు ఇప్పుడప్పుడే ఎలాంటి ప్రమాదమూ లేదన్నారు. అమెరికా ప్రాంతాలను ధ్వంసం చేయగల శక్తి 1976 నాటికిగాని చైనాకు ఏర్పడదని ఆయన చెప్పారు. చైనాకు ఖండాంతర విధ్వంసక భారీ బాంబరు విమానాలు అసలు లేనేలేవని ఆయన తెలిపారు.

అయితే చైనా ప్రభుత్వం అణుశక్తితో నడిచే జలాంతర్గాములకోసం ఎక్కువ శ్రద్ధ చూపుతున్నదన్నారు.

కాని ఇప్పటికి ఎలాంటి మిసైలి జలాంతర్గాములు వారికి లేవు.

పసిఫిక్‌లో అమెరికా దళాలు

పసిఫిక్‌లో బలమైన వైమానిక నావికా దళాలు ఉండాలని అమెరికా యోచిస్తున్నట్లు లాయర్డ్ చెప్పారు.

వియత్నాంలో తరిగిపోతున్న బలాలు

వియత్నాంలో తరిగి పోతున్న తమ దళాలను రక్షించుకొనేందుకు అవసరమైన ఎలాంటి చర్యనైనా అమెరికా చేపట్టుతుందని లాయర్డ్ చెప్పారు. పెంటగన్ వార్షిక నివేదికలో పై విషయం ఆయన చెప్పారు.

చైనాలో 25 లక్షల సైన్యం

చైనా సైన్యాలలో 25 లక్షల మంది ఉన్నారని 3 వేల జెట్ యుద్ధ విమానాలు 350 చిన్నా పెద్దా బాంబర్ విమానాలున్నాయని చెప్పారు.

సోవియట్ సాయం

అమెరికా దురాక్రమణకు గురౌతున్న ఇరుగు దేశాలలో అనేక దేశాలకు అమెరికాను ఎదుర్కొనేందుకువచ్చిన సహాయం 85 శాతంపైగా సోవియట్ సహాయమేనని లాయర్డ్ తెలియపరిచారు.

ప్రకటన

మహారాజశ్రీ గన్నవరం
డి॥ ము॥ కోర్టులో

O. S. 1/72

మెట్లపల్లి చెరువు ఆయకట్టు దార్లందరి తరపున వీరవనేగూడెం వాస్తవ్యులు బొమ్మారెడ్డి నారాయణరెడ్డి, యలికారెడ్డి వేమారెడ్డిగార్లు - మురుగారమ్మచెరువు ఆయకట్టుదార్లందరి తరపున 1. వల్లూరు శరభయ్య 2 దమ్ము వెంకటేశ్వరరెడ్డి. 3. తియ్యగూర లక్ష్మిరెడ్డి 4. బండి వేమారెడ్డి 5. ఆయుష్మన్ గోపిరెడ్డిగార్లపైన వేసినందున్న దావా దాఖలుచేసి: or 1 Rule 8 CPC ప్రకారం ఆయకట్టుదారులందరి తరపున దావా గ్రంథము జరుపుటకు పర్మిషన్ కోరుచూ I A. 16/72, M/72 ద్వారా పిటీషను దాఖలు చేయగా అందరికి నోటీసు నిమిత్తం 17-2-72 తేదికి వాయిదా వేసినారు. అభ్యంతరములున్న వారెవరైనను వాయిదా రోజున కోర్టులో హాజరై తెల్పుకోగలరు.

(Sd) వి. కె. అఫ్ఘాని
వాదుల అడ్వొకేటు
విజయవాడ - 15-2-72

ప్రదేశ్ థియేటర్ ఆర్టిస్టుల రిజిష్టరుకు ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 14

ఆంధ్రప్రదేశ్ థియేటర్ ఆర్టిస్టుల రిజిష్టరును కేంద్ర విద్య, సమాజ సంక్షేమ, సాంస్కృతిక వ్యవహారాలశాఖ స్టేట్ మంత్రి శ్రీ సయ్యద్ నూరుల్ హసన్ ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ రిజిష్టరులో నమోదైనవారంతా వృత్తి కళాకారులే. ఈ రిజిస్ట్రేషన్ ఉత్సవం, గిల్డు ఆఫ్ ఇండియన్ థియేటరు ఆర్టిస్ట్స్ (గీతా) అధ్వర్యాన స్థానిక నాట్య విద్యాలయములో జరిగింది.

కళాకారుల సమస్యలు ప్రభుత్వానికి బాగా తెలుసునని కేంద్రమంత్రి అన్నారు. ప్రభుత్వం చెప్పుకోతగినంత సహాయం సమకూర్చలేకపోయినప్పటికీ, స్వాతంత్ర్యానంతరం ఈ రంగంలో చెప్పుకోదగినంత అభివృద్ధి జరిగింది. దీనికి ప్రతి ఒక్కరు సంతోషించాలి. థియేటర్ ఉద్యమాన్ని అభివృద్ధి పరచటానికి కృషిచేస్తున్నప్పటికీ, కళాకారుల సంక్షేమానికి పాటుపడుతున్నటువంటి వ్యక్తులను, సంస్థ అయిన 'గీత'ను మంత్రి అభినందించారు.

అంతకుముందు మాట్లాడుతూ శ్రీ అక్బర్ అలీఖాన్ (ఎం. పి.) మంత్రికి స్వాగతం చెప్పారు.

ప్రముఖ నటీనటులు, గీతా అధ్యక్షుడు అయిన శ్రీ సి. నాగభూషణం మాట్లాడారు.

ఈ రిజిష్టరు డిసెంబరు 1972 నాటికి సిద్ధం కాగలదని తెలియ జేశారు.

ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. ఆర్. కృష్ణ ఈ పథకాన్ని సవివరంగా వివరించారు.

ప్రదేశ్ నాట్య సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. కృష్ణరాజు వందన సమర్పణ గావించారు.

రచయితలకు సన్మానాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 14

సాంఘిక సమస్యలను, మహిళల సమస్యలను చిత్రిస్తూ మహిళలు కథలు, నవలలు రాయడానికి ముందుకు రావడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు, యు.పి. గవర్నరు అయిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి హర్షం వెలిబుచ్చారు. తెలుగు నవల శతవార్షికోత్సవాన్ని మొన్న సాయంత్రం ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

గత శతాబ్దానికి ఈ శతాబ్దానికి వచ్చిన మార్పును చిత్రిస్తూ 10 వేల నవలలు వచ్చాయనీ ఇది చాలా హర్షించ దగిన విషయం అని శ్రీ గోపాలరెడ్డి అన్నారు. తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలున్నాయి. వాటన్నిటిలోను ముందుకువచ్చిన ప్రక్రియ నవల ఒకటి. దాని పుట్టుపూర్వోత్తరాలను తెలుసుకొనేందుకు కార్యక్రమం ఏర్పాటు చేయవలసిందని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో ప్రముఖ నవలా రచయితలు శ్రీయుతులు మహీధర రామమోహన రావు, నోరి నరసింహశాస్త్రి శ్రీ వి. కృష్ణారావులను శ్రీ గోపాలరెడ్డి సన్మానించారు.

శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, చలం సభకు హాజరు కాలేకపోయారు.

శ్రీ అక్కిరాజు రమాపతిరావు 'తొలి తెలుగు నవల' అన్న అంశంపై ప్రసంగించారు.

అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగతం చెప్పారు.

ముఖాముఖీ పోటీలో ముగ్గురు ముఖ్య మంత్రులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

రానున్న ఎన్నికల్లో ముఖా ముఖీ పోటీల్లో ముగ్గురు ముఖ్య మంత్రులు ఉన్నారు.

ప్రస్తుత మాజీ ముఖ్య మంత్రులు శ్రీ హితేంద్రదేశాయ్ (గుజరాత్), శ్రీ వీరేంద్ర పాటిల్ (మైసూరు) పోటీ చేయడంలేదు. మరో ఇద్దరు ముఖ్యమంత్రులు శ్రీ సయ్యద్ మీర్ ఖాశిం (కాశ్మీర్) శ్రీ విలియం సన్ సంగ్మా (మేఘాలయ, పోటీలేకుండా ఎన్నికయ్యారు.

ముఖాముఖి పోటీలో ఉన్న ముఖ్య మంత్రులు శ్రీ పి. వి. నరసింహారావు (ఆంధ్ర ప్రదేశ్) డాక్టర్ వై. ఎస్. పార్మర్ (హిమాచల ప్రదేశ్) శ్రీ శరత్ చంద్ర సిన్హా (అస్సాం).

మిగతా ముఖ్యమంత్రులు బహుముఖ పోటీల నెదుర్కొంటున్నారు. మధ్యప్రదేశ్‌లో రెండు స్థానాలలో పోటీ చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ ఒకచోట ముగ్గురు ప్రత్యర్థులను ఒకచోట ఇద్దరు ప్రత్యర్థులను ఎదుర్కొంటున్నారు.

గోవాముఖ్యమంత్రి శ్రీ దయానందబందోద్కర్ ముగ్గురు ప్రత్యర్థులను ఎదుర్కొంటున్నారు.

గత పదసంవత్సరాలుగా అరడజను మంత్రివర్గాలను చూసిన బీహార్‌లో ఐదుగురు మాజీ ముఖ్యమంత్రులు రంగంలో ఉన్నారు.

ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రుల పోటీ వివరాలిలా ఉన్నాయి.

అస్సాం: శ్రీ శరత్ చంద్ర సిన్హా, కోకాజార్ తూర్పు నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ [illegible] ఎదుర్కొంటున్నారు.

బీహార్: పూర్ణియాజిల్లా కోర్హా నియోజక వర్గంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ బోలా పాశ్వాన్‌శాస్త్రి సిండికేట్, జనసంఘ్ అభ్యర్థులతో ముక్కోణపు పోటీలో ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్: మంథెన నియోజక వర్గంలో సంపూర్ణ తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థి శ్రీ పద్మనాభన్‌ను ముఖ్యమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు ఎదుర్కొంటున్నారు.

హర్యానా: తోషామ్ నియోజకవర్గంలో శ్రీ బన్సీలాల్‌పై ముగ్గురు ఇండిపెండెంట్లు పోటీ చేస్తున్నారు.

మధ్యప్రదేశ్: శ్రీ పి. సి. సేథీ 'మౌ' గ్రామీణ నియోజక వర్గంలో ముగ్గురు అభ్యర్థులను, ఉజ్జయిని నగరం (ఉత్తర)లో ఇద్దరు అభ్యర్థులను ఎదుర్కొంటున్నారు.

మహారాష్ట్ర: పుసాద్‌లో శ్రీ వి. పి. నాయక్ ముగ్గురు ప్రత్యర్థులను ఎదుర్కొంటున్నారు. వారిలో మహావిదర్భ నాయకుడు జాంబువంతరావుధోతె (పార్లమెంటుసభ్యులు) ఉన్నారు.

పంజాబ్: గిద్దారిబాహాలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ బాదల్, ఒకనాటి తన మంత్రివర్గ సహచరుడు తర్లోచన్ సింగ్ రియాసీ, మరొక అభ్యర్థిని ఎదుర్కొంటున్నారు.

రాజస్థాన్: తిజారాలో శ్రీ బర్కతుల్లా ఖాన్ ముక్కోణపు పోటీలో ఉన్నారు.

పశ్చిమబెంగాల్: తమలుక్ నుండి మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ పోటీ చేస్తున్నారు. (వివరాలింకా అందలేదు.)

అమెరికా, గ్రీక్‌లకు సోవియట్ నిరసన

మాస్కో, ఫిబ్రవరి 15

గ్రీక్‌లో అమెరికా ఆరవనౌకా దళానికి సౌకర్యాలు కల్పించడానికి సంబంధించి అమెరికా, గ్రీక్ దేశాలు వేసుకుంటున్న పథకాలకు సోవియట్ నేడు నిరసన తెలియజేసింది.

ఈ విషయాన్ని నేడు మాస్కో రేడియో ప్రసారం చేసింది.

"ఇటువంటి స్థావరాలను ఏర్పాటు చేసుకోవటం ప్రమాదకరమైన చర్య. మధ్యధరా ప్రాంతంలోనూ, బాల్కన్ ప్రాంతాలలోనూ తీవ్రచిక్కులు కలుగుతాయి. యూరప్‌లో భద్రత పదిలింపుకు, శాంతి ప్రయోజనాలకు ఇది విరుద్ధ మైనచర్య" అని గ్రీక్ ప్రభుత్వానికి అందజేసిన నిరసన పత్రంలో తెలియజేయబడింది.

కన్నబిడ్డలకు ఎండ్రిన్ ఇచ్చి తానూ మరణించిన తండ్రి

విజయవాడలో విషాద ఘటన

విజయవాడ, ఫిబ్రవరి 15

దారుణమయిన ఆర్థిక దుస్థితి ఆకలి బాధను తట్టుకోలేక కన్నబిడ్డలకు ఎండ్రిన్ యిచ్చి తానూ తాగి మరణించిన విజయవాడ ఆర్. టి. సి. బండ్రోతు విషాద ఉదంతం నేడిక్కడ తెలియవచ్చింది.

[illegible] రామలింగేశ్వరనగర్‌లో నేటి ఉదయం ఈ దుర్ఘటన జరిగింది. ఆర్. టి. సి. బండ్రోతు శ్రీ కె. రామారావు తన ముగ్గురు బిడ్డలకూ ఎండ్రిన్‌ఇచ్చి తానూ తాగి మరణించాడు. భార్య ఇంటిలోలేని సమయంలో వారు ఎండ్రిన్ తాగారు.

శ్రీ రామారావునూ, ఆయన బిడ్డలనూ ఆసుపత్రిలో చేర్చారు. కాని అక్కడ వారు మరణించారు.

లయోలా కాలేజి వద్ద జీపు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి

విజయవాడ, ఫిబ్రవరి 15

విజయవాడ లయోలాకాలేజీ వద్ద నేటిఉదయం జరిగిన జీపు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు.

మరణించిన వ్యక్తి ఏలూరు డ్రైనేజిమెకానికల్ డివిజన్‌లో ఓవర్సీర్‌గా పనిచేస్తున్నారు. ఆయన పేరు శ్రీ వై. రామారావు. ఏలూరునుండి విజయవాడ వస్తుండగా జీపు బోల్తా పడింది.

శ్రీ రామారావును ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ ఆయన మరణించాడు.

విదేశీ భాగస్వామ్యంపై పెరుగుతున్న మోజు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

సాంకేతికంగానూ, ఆర్థిక పరంగానూ, విదేశీ భాగస్వామ్యంపై అందునా పెట్టుబడిదారీ దేశాలకు చెందిన వాళ్ళపై ప్రభుత్వానికి మోజు పెరిగిపోతున్నట్లు పరిశీలనవల్ల తేలింది.

గత జనవరి, డిసెంబరు నెలల మధ్య విదేశ భాగస్వామ్యానికి సంబంధించిన 24 ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

1965 తరువాత యింతవరకూ ఒకే సంవత్సరంలో యిన్ని ప్రతిపాదనలను ఎప్పుడూ ఆమోదించలేదు.

1966 లో రూకల విలువ తగ్గించిన తరువాత విదేశీ భాగస్వామ్యాల సంఖ్య తగ్గిపోయింది. కాని 1970 తిరిగి యీ ప్రతిపాదనలకు ఆమోదం అధికంగా లభిస్తూ వచ్చింది.

ఇంతవరకూ 3436 విదేశీ భాగస్వామ్య ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయి. ఇందులో గత అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలలోనే 38 ప్రతిపాదనలకు ఆమోదం లభించింది.

ఇందులో ఆస్ట్రేలియా, స్వీడన్, ఫ్రాన్స్ దేశాలకు చెందిన ప్రతిపాదనలు ఒక్కొక్కటి చొప్పున జపాన్‌కు చెందినవి నాలుగు, స్విట్జర్లాండ్‌కు చెందినవి మూడు, బ్రిటన్‌కు చెందినవి 14, అమెరికాకు చెందినవి తొమ్మిది సోవియట్‌కు చెందినవి మూడు, పశ్చిమ జర్మనీకి చెందినవి ఐదు ఉన్నాయి.

బంగ్లాలో సోవియట్ రాయబారిగా పొపోవ్ నియామకం

సోవియట్ ప్రభుత్వ ప్రకటన

ఢాకా, ఫిబ్రవరి 15

ఢాకాలోని సోవియట్ కాన్సలేట్ జనరల్ వి. పొపోవ్‌ను బంగ్లాదేశ్‌లో సోవియట్ రాయబారిగా నియమించినట్లు సోవియట్ ప్రభుత్వం, బంగ్లాదేశ్ ప్రభుత్వానికి తెలియజేసింది.

లొథర్ లెన్జల్ నియామకం

ఢాకాలోని జి. డి. ఆర్. డిప్యూటీ కాన్సలేట్ జనరల్ లొథర్ లెన్జల్‌ను బంగ్లాదేశ్‌లో తూర్పు జర్మనీ రాయబారిగా నియమించినట్లు తూర్పు జర్మనీ ప్రభుత్వం (జి. డి. ఆర్.) ప్రకటించింది.

1968 నుండి భారత్‌లో వున్న లెన్జల్ రాయబారి బాధ్యతలను స్వీకరించడానికి నేడు ఇక్కడికి చేరుకున్నారు.

భారత్ తరువాత బంగ్లాదేశ్‌లో రాయబారిని నియమించిన ఘనత తూర్పు జర్మనీకి దక్కింది.

విమానాశ్రయంలో లెన్జల్‌కు బంగ్లాదేశ్ విదేశాంగశాఖ అధికారులు, భారత, సోవియట్, యుగోస్లావియా, జెక్, పోలెండు, బల్గేరియా దౌత్య ప్రతినిధులు స్వాగతం చెప్పారు.

సైతాన్ నుండి దెయ్యానికి

పాక్‌లో అధికారం మార్పుపై ఫ్రెంచి రచయిత వ్యాఖ్య

బెంగుళూరు, ఫిబ్రవరి 15

పాక్‌లో జనరల్ యాహ్యాఖాన్‌నుండి భుట్టోకు అధికారం హస్తగతం కావడం సైతాన్ చేతినుంచి దెయ్యానికి మారినట్లున్నదని ఫ్రెంచి రచయిత రేమన్‌కోర్టు నేడు యిక్కడ అన్నారు.

పాకిస్తాన్ ఉనికి ఉంటుందా? అని ఆయన అనుమానం వ్యక్తంచేస్తూ, గత సంవత్సరం జరిగిన ఘటన లన్నింటికీ భుట్టోయే కారకుడనీ, అధికారం హస్తగతమైన తరువాత గత రెండు నెలల్లో ఆయన చేసిందేమీలేదనీ, పాక్ పునర్నిర్మాణానికి నిర్దిష్టమైన ఆలోచన కూడా భుట్టోకు లేదని అన్నారు.

భారత ఉపఖండం పరిస్థితులను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని ఆయన ప్రపంచ రాజకీయ పరిస్థితిని సర్వేచేశారు, అగ్రరాజ్యం పద్దతు పాకిస్తాన్‌కు లేనిదే దానికి ఒక శక్తిగా పరిగణించువుండదనిఆయన అన్నారు.

భారత్ లాంటి పెద్ద దేశమంటే చైనా ఎప్పుడు సహించదనీ, భారత్ విచ్ఛిన్నమై దానిచుట్టూ చిన్న చిన్న రాజ్యాలు ఏర్పడితే చూడాలని అది కోరుకుంటున్నదని ఆయన అన్నారు.

మంగళగిరి నియోజకవర్గంలో సైకిల్ దళం ప్రచారం

మంగళగిరి, ఫిబ్రవరి 16

మంగళగిరి యువజన సమాఖ్య ఆధ్వర్యాన 25 మంది యువకులు కంకికొడవలి జెండాలు అలంకరించిన సైకిళ్ళపై యీనెల 10 వ తేదీన నియోజకవర్గంలోని ఆత్మకూరు, పెదవడ్లపూడి, గుండిమెడ, కంతేరుపల్లి, తాడేపల్లి గ్రామాలలో ప్రదర్శన జరిపి, సాయంత్రానికి తిరిగి మంగళగిరి చేరుకున్నారు. ప్రదర్శ దళానికి చిర్రావూరులో భోజనం ఏర్పాటు చేశారు.

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీకృష్ణకే మీఓటు కంకికొడవలి గుర్తుకే మీఓటు అని ప్రదర్శకులు ఆయా గ్రామాలలో నినాదాలిస్తూంటే, ప్రజలు వీధుల్లోకి వచ్చి వారిని పలకరించి నినాదాలిస్తూ, స్వాగతం చెప్పారు.

మేనక రాకెట్ ప్రయోగం విఫలం

తిరువనంతపురం ఫిబ్రవరి 15

తుంబా రాకెట్ ప్రయోగ కేంద్రంలో మేనక రాకెట్‌కు చెందిన మోటార్లు ప్రయోగ వేదికపైన నేటి సాయంత్రం ప్రేలిపోవు నందువల్ల ప్రయోగం విఫలమైంది.

మోటార్లు ప్రేలినపుడు వ్యాపించిన మంటలు [illegible]. నష్టం రు. 20,000 వుంటుందని అంచనా.

జగ్గయ్యపేట, నందిగామలలో ఎన్నికల ఏర్పాట్లు

విజయవాడ, ఫిబ్రవరి 15

జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసరుగావున్న శ్రీ కె. నాగకొండరాయుడు ఈ నియోజక వర్గాలలో ఎన్నికల ఏర్పాటుకు సంబంధించిన వివరాలు తెలియజేశారు.

జగ్గయ్యపేట నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 79,757 నందిగామలో 81,022 ఓటర్లున్నారు. పోలింగ్ స్టేషన్లు రెండు నియోజకవర్గాలలో సమానం. అనగా 89 చొప్పున వున్నాయి. జగ్గయ్యపేట నియోజక వర్గంలో స్త్రీలకు ప్రత్యేకంగా 26. నందిగామ నియోజకవర్గంలో 35 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేశారు.

నందిగామ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు మార్చి 11 న, జగ్గయ్యపేట నియోజకవర్గంలో మార్చి 12నజరుగుతుంది.

విజయవాడలో తవుడునూనె కర్మాగారం

హైదరాబాద్, ఫిబ్రవరి 16

రోజుకు 30టన్నులు ఉత్పత్తిచేసేశక్తివున్న నూనె కర్మాగారాన్ని రెండు మాసాల్లోగా విజయవాడలో నెలకొల్పనున్నారు.

సహకార రంగంలో ఇటువంటి కర్మాగారం ఏర్పాటుచేయడం ఇదేమొదటిది. ఈకర్మాగారానికి మొత్తం రు. 21 లక్షలు ఖర్చవుతుంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ పర్యవేక్షణలో ఈ కర్మాగారం పని చేస్తుంది. ఫెడరేషన్ జనరల్ మేనేజర్ శ్రీముస్తఫా హుస్సేన్ నేడిక్కడ ఈవిషయం తెలిపారు.

ఎగుమతి అవకాశాలు, స్థానిక సబ్బు ఉత్పత్తిదార్ల అవసరాలు తీర్చేందుకు ఈ కర్మాగారం నెలకొల్పుతున్నామన్నారు.

ఇదిగాక విజయవాడ, సనత్ నగర్, హైదరాబాద్‌లలో "థర్మల్ కోల్డ్ స్టోరేజ్" లను రు. 16 లక్షల ఖర్చుతో త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు.

మరమ్మత్తు కేంద్రాలు, ట్రాక్టర్లు అద్దెకిచ్చే కేంద్రాలకు రు. 5.04 లను జాతీయ సహకారాభివృద్ధి కార్పొరేషన్ మంజూరు చేసిందని తెలిపారు.

ముందు ప్రాయోగికంగా మిర్యాలగూడ, జగిత్యాలల్లో రెండు కేంద్రాలు తెరవబడతాయి. ఒక్కొక్క కేంద్రంలో 10 ట్రాక్టర్లతో అద్దెకిచ్చే కార్యక్రమం ప్రారంభిస్తారు. ఒక్కొక్క కేంద్రం 100 నుండి 150 మంది రైతులకు ట్రాక్టర్లు అద్దెకివ్వవచ్చు.

బంగ్లాదేశ్ ప్రభుత్వంపై పాక్ ముఠా విషప్రచారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

"తూర్పుపాకిస్తాన్‌లో ముస్లిం మెజారిటీని తగ్గించడానికి" బంగ్లాదేశ్ ప్రభుత్వం నిర్ణయించిందని పాక్ ముఠా బంగ్లాదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విషప్రచారం ప్రారంభించింది.

భారత్‌కు వలస వెళ్ళినవారు తిరిగి తమ ఆస్తులను పొందవచ్చునని బంగ్లాదేశ్ ప్రభుత్వం చేసిన నిర్ణయం ఇందుకు తార్కాణమని పాక్ రేడియో పేర్కొన్నది.

1947 మార్చి ఒకటికి ముందు భారత్ వెళ్ళిపోయినవారు పాక్ పౌరులుగా పరిగణించబడరని 1951 వ సంవత్సరం పాక్ పౌరసత్వపు చట్టం నిర్దేశిస్తున్నదని, ప్రస్తుతం బంగ్లాదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంవల్ల లక్షలాది హిందువులు, మార్వాడీలు "తూర్పు పాకిస్తాన్"కు తిరిగి వచ్చి ముస్లింలపై ఆర్థిక పెత్తనం చలాయిస్తారని రేడియో ప్రసారం చేసింది.

ఈ నిర్ణయంవల్ల భారత్ వెళ్ళిపోయిన వారి ఆస్తులను ఆక్రమించుకొన్న ముస్లింలు వానినుండి వైదొలగవలసి వస్తుందనీ, అంతే కాకుండా ముస్లిం మెజారిటీ తగ్గిపోయి హిందువులకు అనుకూలంగా పరిస్థితి తయారౌతుందని రేడియో అభిప్రాయపడింది.

కామన్వెల్తులో బంగ్లాదేశ్ సభ్యత్వం

డగ్లస్‌హోం వివరణ

హాంకాంగ్, ఫిబ్రవరి 15

కామన్వెల్తులో చేరటంలో బంగ్లాదేశ్ ఎటువంటి యిబ్బందిని ఎదుర్కోదని బ్రిటన్ విదేశాంగ మంత్రి అలెక్ డగ్లస్‌హోం నేడిక్కడ చెప్పారు.

కామన్వెల్తులో బంగ్లాదేశ్ వుండాలని బ్రిటన్ కోరుకుంటుందని పత్రికా గోష్టిలో మాట్లాడుతూ డగ్లస్ హోం అన్నారు. సభ్యదేశాలతో సంప్రదించి యీ విషయాన్ని కామన్వెల్తు సెక్రటరీ జనరల్ నిర్ణయించవలసి వున్నది.

భారత్ - పాకిస్తాన్ల యుద్ధం సందర్భంగా పట్టుబడిన యుద్ధ ఖైదీలసమస్యపరిష్కారానికి సహాయాన్ని కోరితే బ్రిటన్ సంతోషంగా సహకరిస్తుందన్నారు. అయితే యీ విషయాన్ని భారత్, పాకిస్తాన్లు, బంగ్లాదేశ్ పరస్పరం చర్చలద్వారా పరిష్కరించుకోవాలన్నారు.

త్వరలో సోవియట్ సాంకేతిక నిపుణుల రాక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15

జమ్మూకాశ్మీర్‌లోని సురిన్సర్ నూనె అన్వేషణ కార్యక్రమాల్లో పాల్గొనడానికి మరో నలుగురు సోవియట్ సాంకేతిక నిపుణులు త్వరలోనే రాబోతున్నారు. వారి రాకతో, సురిన్సర్ నూనె అన్వేషణ ప్రాజెక్టులో పనిచేసే సోవియట్ నిపుణుల సంఖ్య 9 కి చేరుకుంటుంది.

పోతే ఆ నూనె బావుల్లో పీటని తొడిచేయడానికి ఉపయోగించే సోవియట్ యంత్రాన్ని త్వరలోనే అక్కడ ఏర్పాటు చేస్తారని అధికారులు వెల్లడించారు.

1970 మార్చిలో సురిన్సర్ నూనె బావుల త్రవ్వకం ప్రారంభమైంది. ప్రారంభ దశలోనే పీటు విపరీతంగా పూడడంతో కొన్నాళ్ళపాటు పని ఆగిపోయింది. తర్వాత సోవియట్ సాంకేతిక నిపుణుల సాయంతో తిరిగి పని ప్రారంభమైంది. యిప్పటికి 3014 మీటర్ల లోతు మేరకు నూనెబావులు త్రవ్వారు. పీటు తొడిచేసే సోవియట్ యంత్రం వుపయోగించడం ప్రారంభించగానే, మొత్తం 6 వేల మీటర్లలోతు మేరకు నూనె బావులు త్రవ్వుతారు.

పంజాబ్‌లో 6 స్థానాల్లో ముఖాముఖి పోటీ

చండీఘర్, ఫిబ్రవరి 15

పంజాబ్‌లోని మొత్తం 104 స్థానాలకు 6 స్థానాలలో ముఖాముఖి పోటీలు, 30 స్థానాల్లో ముక్కోణపు పోటీలు, 23 స్థానాల్లో చతుర్ముఖ పోటీలు, 21 స్థానాల్లో 5 గురు చొప్పున పోటీలు జరుగుతున్నాయి.

కాంగ్రెస్ 88 స్థానాల్లో, అకాలీదళ్ 72 స్థానాల్లో, కమ్యూనిస్టుపార్టీ 13 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. 1969 మధ్యంతర ఎన్నికల్లో అవిభక్తకాంగ్రెస్ 103 స్థానాల్లో, అకాలీదళ్ 65 స్థానాల్లోనూ పోటీ చేశాయి.

ప్రస్తుతం సిండికేట్ కేవలం 7 స్థానాలలోనే పోటీ చేస్తున్నది.

మాజీ మంత్రులు

ప్రస్తుతం కనీసం 60 మంది మాజీ మంత్రులు రంగంలో ఉన్నారు.

మూడు నియోజక వర్గాలలో మాజీ మంత్రులుపరస్పరం తలపడుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీప్రకాష్‌సింగ్ బాదల్ (అకాలీ) తన మంత్రివర్గ సహచరుడు శ్రీ తరలోచన్‌సింగ్ రియాసీ (ఇండి)ను ఎదుర్కొంటున్నారు... వారు ముక్కోణపు పోటీలో ఉన్నారు.

ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, మాజీ మంత్రి అయిన శ్రీ సత్యపాల్‌డాంగ్ అమృతసర్ (పశ్చిమం) నుండి తిరిగి పోటీ చేస్తున్నారు. డాక్టర్ బలదేవ్‌ప్రకాష్ అమృతసర్ సెంట్రల్ సీటు నుండి పోటీ చేస్తున్నారు. వీరిద్దరూ 1967 లో గుర్నాంసింగ్ నాయకత్వాన ఉన్న ఐక్య సంఘటనలో మంత్రులు.

12వ తేదీన ఓట్లలెక్కింపు జరుగుతుంది. 13 నాటికి పూర్తి ఫలితాలు తెలుస్తాయి.

కేంద్రానికి మెమోరాండం పంపండి

పుగాకు రైతులకు గుంటూరు జిల్లా రైతుసంఘం విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 15

పుగాకు ఉత్పత్తిదార్ల రక్షణకు తీసుకోవలసిన చర్యలను సూచిస్తూ రైతుల కోర్కెలు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతి గ్రామమునుంచి మెమోరాండాలు పంపాలని గుంటూరుజిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ వాసిరెడ్డి మల్లికార్జునరావు రైతు సోదరులకు విజ్ఞప్తి చేశారు.

మెమోరాండములు ముద్రించడం జరిగింది. గుంటూరుజిల్లా రైతుసంఘ కార్యాలయంలో అవి ఉన్నాయి. వెంటనే అవితెప్పించుకొని సంతకాలు సేకరించి జిల్లా రైతు సంఘ కార్యాలయానికి పంపవలసిందిగా శ్రీ మల్లికార్జునరావు కోరారు.

రైతులు సంతకాలు సేకరించిన రెండు మహజరు ప్రతులు క్రింది చిరునామాకు పంపాలి.

శ్రీవాసిరెడ్డి మల్లికార్జునరావు. గుంటూరు జిల్లా రైతుసంఘం ఆఫీసు పార్శీపేపువీధి.
కొత్తపేట, గుంటూరు 1.

కలకత్తా, ఫిబ్రవరి 15

పశ్చిమ బెంగాల్‌లోని వివిధ ప్రాంతాలలో, కలకత్తాలో గత 24 గంటలలో జరిగిన పలు ఘర్షణలలో నలుగురు హత్య చేయబడ్డారు. మరో 8 గురు గాయపడ్డారు.

చలన చిత్రాల్లో అశ్లీల దృశ్యాలు

"అప్సర" ప్రారంభోత్సవ సభలో శ్రీ నాగేశ్వరరావు విచారం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 16

లైంగిక ప్రవృత్తులను రెచ్చగొట్టే నగ్న దృశ్యాలను చలనచిత్రాల్లో ప్రవేశపెడతమనేది సమాజ శ్రేయస్సుకు మంచిది కాదని. నేటి ఉదయం 'అప్సర సినిమా హౌస్'ను ప్రారంభోత్సవంచేస్తూ ప్రముఖ తెలుగు చలనచిత్ర నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఉద్ఘాటించారు.

అధునాతన సౌకర్యాలతో, నిర్మించిన ఎయిర్ కండిషన్ థియేటర్ 'అప్సర' ప్రారంభోత్సవ సందర్భాన జరిగిన సభకు జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు శ్రీ కోటేశ్వరరావు ప్రసంగిస్తూ, సినిమాల ప్రభావం, ప్రజానీకంపై ఎక్కువగా వుంటున్నదని, దేశంలో జరిగే మార్పులతోపాటు ఈ పరిశ్రమలో కూడా మార్పులు రావాల్సి వుందని అన్నారు.

సభలో అన్నపూర్ణ ఆర్ట్స్ అసోసియేషన్ తరపున అప్సరకు అభినందన పత్రం చదివారు.

అంతకు ముందు రాజ్యసభ సభ్యులు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ ప్రొజెక్టరు స్విచ్ ఆన్ చెయడంతో శ్రీ వెంకటేశ్వర వైభవం చిత్రం కొన్ని రీళ్ళు ప్రదర్శించారు.

శ్రీ ప్రసాద్ ప్రసంగిస్తూ విజయవాడ పట్టణంలో అప్సరలాంటి సరికొత్త థియేటర్‌ను నిర్మించిన థియేటర్ నిర్మాతలను అభినందించారు.

శ్రీ వెంకటేశ్వర కార్పొరేషన్ వారు నిర్మించిన అప్సర థియేటర్ మేనేజింగ్‌పార్ట్నరు శ్రీ కడియాల వెంకటేశ్వరరావు, శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, కె. ఎల్. ఎన్. ప్రసాద్, శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు

(మిగతా 5 వ పేజీలో)

ఎన్నికల్లో కాంగ్రెస్ పెట్టే ఖర్చుఎంత?

హైదరాబాద్, ఫిబ్రవరి 15

"ఎన్నికల ఖర్చుపై చట్టబద్ధమైన పరిమితిని ఎటువంటిపరిస్థితిలోనూ మించబోము". మార్చి ఎన్నికల్లో రాష్ట్ర కాంగ్రెస్ ఖర్చుఎంత ఉంటుందని విలేకరులు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చమత్కారంగా ఇచ్చిన సమాధానం అది.

తాము చిల్లిగవ్వ చేతిలో లేకుండా ఎన్నికల రంగంలో దిగుతున్నామని అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ [illegible] చెప్పినందున కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి డబ్బు ఎలా సమకూరుస్తారని విలేకరులు అడిగిన ప్రశ్నలకు మొత్తంమీద సరైన సమాధానం రాలేదు.

ఎన్నికల ప్రచారానికి డబ్బు కోసమై రాష్ట్ర కాంగ్రెస్, ఎ. ఐ. సి. సి. ని కోరడం ఇదే ప్రథమం.

సోవియట్ రోదసీ శాస్త్రజ్ఞులతో చర్చలు

తిరువనంతపురం, ఫిబ్రవరి 15

గత శనివారం ఇక్కడకు వచ్చిన సోవియట్ రోదసీ శాస్త్రజ్ఞుల బృందం నేడు తుంబా రోదసీ పరిశోధనా కేంద్ర అధికారులతో చర్చలు ప్రారంభించింది.

సోవియట్ శాస్త్రవేత్తల బృందం ఈ నెల 17 వరకూ ఇక్కడే ఉంటుంది.

రావి నారాయణరెడ్డి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 16

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డి పర్యటన కార్యక్రమం ఈ క్రింది విధంగా వుంటుంది.

ఫిబ్రవరి	21	ఘనపూర్ నియోజక వర్గం
ఫిబ్రవరి	23	ఆలేరు నియోజకవర్గం
"	25	దేవరకొండ "
"	27	హైదరాబాద్
"	29	విజయవాడ, గుంటూరు ప్రాంతం

మహేంద్ర విమర్శ

(1 వ పేజీ తరువాయి)

పార్టీ విధానాలే కారణమని ఆయన ఉద్ఘాటించారు.

పేద ప్రజల సేవకై న్యాయవాద వృత్తిని త్యజించిన యువ కమ్యూనిస్టు నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ సి. నాగేశ్వరరావును గెలిపించవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వెనుక బడిన వర్గాలసమస్యలపరిష్కారంలో కాంగ్రెసు పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కంచికచర్ల సంఘటన ప్రజల మనస్సుల నుండి ఇంకా తొలగిపోలేదని చెప్పారు. యువకులు తీవ్రమైన నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఒక వైపు దేశం సంక్షోభంలో వుండగా, కాంగ్రెస్ నాయకులు పదవులు పర్మిట్లు, లైసెన్సుల కోసం ప్రాకులాడుతున్నారని విమర్శించారు. నిస్వార్థపరులు, త్యాగశీలురను ఎన్నుకోవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ సి. నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి ఎన్నో పరిశ్రమలు, ప్రాజెక్టులు అవసరమని చెప్పారు. జాతీయాదాయం పెరిగినప్పటికి దానితోపాటు దారిద్ర్యం పెరిగిపోయిందన్నారు. గుప్త ధనాన్ని వెలికితీసే వుద్దేశ్యంగాని, అందుకు తగిన విధానాలుగాని కాంగ్రెస్ పార్టీకి లేనే లేవని చెప్పారు. విద్యాసౌకర్యాలు పెరిగినప్పటికీ, నిరుద్యోగం ప్రబలిపోయిందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంక్షోభానికి కాంగ్రెసుపార్టీ అనుసరిస్తున్న అవాస్తవమైన పెట్టుబడిదారీ విధానాలే కారణమని విమర్శించారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగం వుండాలని చెప్పారు. ఆస్తి హక్కు—ప్రాథమిక హక్కు కాగలిగినపుడు, ఉద్యోగంచేసే హక్కు ప్రాథమిక హక్కు కాకపోవటం విడ్డూరమైన విషయమని చెప్పారు.

సికింద్రాబాద్ కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు వెంకటరెడ్డి, మార్కండేయులు కూడా ప్రసంగించారు.

ఢాకా, ఫిబ్రవరి 15

బంగ్లాదేశ్‌కు భారత్ ఇస్తామని ప్రతిపాదించిన 25 కోట్ల రూపాయల విలువైన సరకు సరఫరా సహాయంక్రింద అత్యవసరమైన పారిశ్రామిక ముడిపదార్థాలను, వినిమయ వస్తువులను దిగుమతి చేసుకోవాలని బంగ్లాదేశ్ నిర్ణయించింది.

కాంగ్రెస్ కొత్త నాయకత్వం కులమత తత్వ ప్రచారం

మాజీమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి విమర్శ

విశాఖపట్నం, ఫిబ్రవరి 15

కొత్తగా నాయకులైన, గాంధీభవన్‌లో కూర్చున్నవారు కులము, మతము పేరుతో చేస్తున్న వాదనలను మాజీమంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడిక్కడ విమర్శించారు.

అఖిలభారత, రాష్ట్ర సర్వీసులలో కొన్ని మతాలు కులాలకు చెందిన సభ్యులను చేర్చుకోవడంపై పరిమితి విధించాలని ఆయన సూచించారు.

కేంద్ర, రాష్ట్ర సర్వీసులలో కొన్ని కులాలు ఇతర కులాలపై పెత్తనాన్ని చెలాయిస్తున్నాయని పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన తెలియజేశారు.

రాష్ట్ర శాసనసభకు మార్చిలో జరుగనున్న ఎన్నికలకు సంబంధించి దగాబాజులైన కొంతమంది నాయకులు కుల, మత తత్వాన్నిగురించి చేస్తున్న ప్రచారాన్ని విమర్శించారు. శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు అయిదు సంవత్సరాలకు ఒకసారి మారిపోతుంటారని, అందువల్ల ప్రత్యేకంగా ఒక వ్యక్తిని అవమానపరచేందుకు కుల మత తత్వాలను ఉపయోగించడం న్యాయము కాదని హితవు చెప్పారు. గతంలో చేసిన తప్పులను, పొరపాట్లను, కావాలని చేసిన మోసాలను సమర్థించుకొనేందుకు కులమత తత్వ వివాదాలను ఉపయోగించుకో కూడదని అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలోని సీనియర్ సభ్యులలో ఒకరైన శ్రీ తిమ్మారెడ్డి, శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో పోటీ చేసేందుకు కాంగ్రెసు టిక్కెటు తిరస్కరించబడిన వారిలో ఒకరన్న విషయం పాఠకులకు విదితమే.

శాసనసభకు జరుగనున్న ఎన్నికలు అత్యవసర నాయకుల్ని కొంతమందిని సృష్టించాయన్నారు. ఇటువంటి వారిని కొనసాగించాలా లేదా అనే విషయం కొద్ది నెలల అనుభవం వల్ల ప్రజానికి అవగతం కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఎ. పి. సి. సి. ప్రధాన కార్యాలయం "గాంధీభవన్"లో వున్న వారు కుల మత తత్వాలను గురించిన వాదనలను, అంతేగాక ఇటువంటి వాదనలను బయట పెట్ట గలిగినట్లయితే, వివిధ రాష్ట్రాల శాసనసభలలోను, లోక్‌సభలోను, కేంద్ర రాష్ట్ర మంత్రి వర్గాలలోను వున్న కుల మత తత్వాలకు సంబంధించిన వివరాలు ప్రజలకు తెలియ జేయగలనని అన్నారు. ఎంతో బాధతో తాను ఈ విషయాన్ని తెలియజేస్తున్నానని ప్రకటనలో తెలియజేశారు.

"ఆంధ్రప్రదేశ్‌లో కుల, మత తత్వాల వల్ల హాని జరిగిందా" అని ఆయన ప్రశ్నించారు.

"బుల్లెట్ బుల్లోడు" చిత్రంలో జయకుమారి, రవిచంద్రన్, నగేష్

చిత్ర సమీక్ష

బుల్లెట్ బుల్లోడు

గురి తప్పకుండా తుపాకి పేల్చ గల్గడం. ఎంత స్పీడైనా కారు నడపగల్గడంతోపాటు అంతులేని మంచితనం ఉన్న బుల్లెట్ బుల్లోడు రాజా (రవిచంద్రన్).

తన సవతి తమ్ముడు చంద్రంను స్వంత తమ్ముడు కన్నా మిన్నగా చూసుకొనేవాడు. అయితే వేటకు వెళ్ళినపుడు చంద్రం కాలికి గాయమైతే సవతి తల్లి కామాక్షమ్మ (ఎస్. వరలక్ష్మి) విరుచుకుపడింది. రాజును ఇల్లు విడిచి పొమ్మని ఆదేశించింది.

ముద్దులభార్య మాట కాదనలేక పోయాడు తండ్రి. అందర్నీ సమాధానపర్చి స్వంత కాళ్ళమీద నిలబడేందుకు ఇల్లు విడిచి నగరం చేరేడు రాజా. టాక్సీ డ్రైవరుగా బ్రతుకుతున్నాడు.

ఇదిలా ఉండగా కోటీశ్వరుడు రంగప్రసాద్ వర్మ సంపదను కాజెయ్యడానికి కాచుకుని ఉన్నాడు బంధువు జగదీష్. రంగప్రసాదుకు ఒక్కడే కొడుకు. ఆస్తిమీద ఆశతో తన కొడుకుకు శత్రువులు ఏం కీడు కల్గిస్తారో అన్న భయంతో ఎవరికీ తెలీకుండా దూరంగా కాన్వెంటులో చదివిస్తూ ఆ రహస్యాన్ని బయటపడకుండా చూసుకొస్తున్నాడు ఆ కోటీశ్వరుడు.

మైనరు అయిన ఆ కొడుకు విషయం రాజా తమ్ముడు చంద్రానికి మాత్రమే తెలుసు. ఆమాటే లాగడానికి జగదీష్ ఎంత ప్రయత్నించిన ప్రయోజనం లేకపోయేసరికి ఆ కోపంలో జమీందారును హత్య చేశాడు జగదీష్. శ్రీరంగప్రసాద్ సెక్రటరీ కాంతి (భారతి)పై ఆ హత్యానేరం పడింది. శవం ప్రక్కనే ఆమె స్పృహతప్పి పడి ఉండగా పోలీసులు కనుక్కొంది. ఆమెను ఆస్పత్రిలో చేర్చారు. ఆమెకు తెలివివస్తే గుట్టు చెప్పుతుందేమో భయంతో జగదీష్ మనుషులు ఆమెను ఎత్తుకుపోయి ఒక టాక్సీలో తీసుకుపోయారు.

ఆ టాక్సీ ఎవరిదోకాదు. బుల్లెట్ బుల్లోడు రాజాదే. దారిలో పోలీసులకిద్దరికి ఏమీ తెలియని రాజాకూడా ఎక్కాడు. పోలీసుల బారినుండి తప్పించుకున్న రాజా ఆనాటి రాత్రి దారిని ఏ ఇంటిదగ్గర దించాడో ఆ ఇంటికి వెళ్ళాడు. అయితే అక్కడున్నది 'రయ్' అనే ఇంద్రజాలికుడు (నగేష్). ఈ హత్యా పరిశోధనలో రాజాకు ఈ ఇంద్రజాలికుడి సహాయంకూడా లభించింది.

వీరిద్దరూ జగదీష్ ఇల్లు పట్టుకొని, ఇంట్లో ప్రవేశించి మోసాన్ని మోసంతోనే జయించాలని శత్రువుకోటలో పాగావేశారు.

జమీందారు మైనరుకొడుకు ఎక్కడున్నదీ వివరాలకోసం కాంతిని జగదీష్ ఒక రహస్య స్థావరంలో బంధించాడు. అది ఎవ్వరికీ [illegible] రానిచోటు. అక్కడ జగదీష్ కు సైన్యరక్షణ ఉంది.

ఇలావుండగా జగదీష్ పతారమక్కనేందుకు ఒకవ్యక్తి ఆ పరిసరాలలో తిరుగుతున్నట్టు వార్త వచ్చింది. ఆ వ్యక్తిని హత్యచేసే పని రాజాకే అప్పగించబడింది. విడిపోతున్న ఆ వ్యక్తినిలేపి చూసేగా అతను రాజా తమ్ముడు చంద్రం అని తెలిసిందికాని చంద్రం రాజానుకాల్చారు రాజాకూలిపోయాడు చంద్రంను జగదీష్ అనుచరులు కాల్చిచంపారు. ఇద్దర్నీ నదిలో పారవేయించాడు జగదీష్. అయితే రాజా చచ్చిపోయాడా? జగదీష్ అంటే రాజాతండ్రి ఎందుకో భయపడి లక్షం లక్షం డబ్బు వాడికి ముట్టజెప్తున్నాడు. కాంతి ఏమైంది? జమీందారును హత్యచేసిన జగదీష్ ను సి. ఐ. డి. లు పట్టుకొగలిగారా? రాజాతండ్రి తానుహత్య చేశానని అనుకుంటున్న నర్తకి (విజయలలిత)నెవరుగా హత్య చేయబడిందా? జగదీష్ ఒప్పుడు నేరవేరిందా? ఈ వివరాలన్నీ తెల్సుకోవాలంటే ఈస్ట్ మన్ కలర్ చిత్రం బుల్లెట్ బుల్లోడు చూడాల్సిందే. కొన్ని కెమేరా దృశ్యాలు, బ్రహ్మాండమైన జలపాతాలు. భారతి, విజయలలిత, జయకుమారి నృత్యాలు ఈ చిత్రంలో ప్రత్యేకతలు. గురుదేవా ప్రొడక్షన్స్ వారి ఈ చిత్రానికి మాటలు పాటలు ఆరుద్ర; సంగీతం వి. విశ్వనాథన్ రామమూర్తి; కె. ఎస్. ప్రసాద్. కెమెరా: నయనానందనం. కథ దర్శకత్వం: రాజా. నిర్మాత: హీరాలాల్ షా ఈ చిత్రాన్ని పూర్ణా పిక్చర్స్ వారు విడుదల చేశారు.

— బిమల్

మా యింటి వెలుగు

మహేశ్వరి మూవీస్ వారు నిర్మించు 'మా యింటి వెలుగు' ఫామిలీ సెంటిమెంటు ప్రధానంగాగల చిత్రానికి విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. వాహినీ స్టుడియోలో లక్ష రూపాయలు ఖర్చుచేసి వేసిన [illegible] బంగారం సెట్టులోను రెండో షెడ్యూలు కార్యక్రమం పూర్తిచేశారు.

ఈ షెడ్యూలులో కృష్ణ, విజయనిర్మల, హేమలత, పెరుమాళ్ళు, వల్లం నరసింహారావు, సి. హెచ్. కృష్ణమూర్తి, శ్రీకాంత్, తమ్మారెడ్డి చలపతిరావు పాల్గొన్నారు. వీరుగాక అంజలి, చంద్రకళ, సత్యనారాయణ, త్యాగరాజు, జగ్గారావు, సాక్షి రంగారావు పాల్గొంటున్నారు. కృష్ణ ద్విపాత్రాభినయం చేస్తున్న యీ చిత్రాన్ని ఆంధ్రలో పూర్ణా పిక్చర్సు వారు విడుదలచేయనున్నారు.

కథ - మహేశ్వరీ యూనిట్, స్క్రీన్ ప్లే - ఎం. డి. సుందర్, మాటలు - సివిశెట్టి, సంగీతం - సత్యం, కెమెరా - ప్రకాశ్, నిర్మాణ నిర్వహణ - పొన్నతోట, నిర్మాత - పైడిపర్తి, [illegible]

సినిమా

సంపూర్ణ రామాయణము

వాల్మీకి రామాయణంలోని ముఖ్యఘట్టాలు వదలనివ్వక, అవాల్మీకాలైన కల్పనలు చేరనివ్వక సానబెట్టిన సంభాషణలతో ఆరుద్ర ముళ్ళపూడి వెంకటరమణ సన్నివేశాలు దిద్ది కూర్చారు. ఆ సన్నివేశాలలో పగడాల్లా మెరిసిపోయే పాటలను రచించింది, దేవులపల్లి కృష్ణశాస్త్రి, ఆరుద్ర, దాశరధి, కొసరాజు, గబ్బిట వెంకటరావు, సి. నారాయణరెడ్డి. వాల్మీకి పదాలతో, భావాలతో, భక్తి చిందిన గుహుని పాట కొసరాజు, లలితమైన పదాల మధుర భావనలకు మెత్తని రచనా వైఖరి సాగిన వారి పాట కూర్పు పాటలు, దేవులపల్లి, పదాలతో చిందు వేయిస్తూ విందుచేసే నృత్య గీతాలను సినారె, చిత్రం ఆద్యంతం మలుపులలో మెరుపులా తోచే కథా గీతాన్ని ఆరుద్ర, జల్లు మెరిపించే వాన జల్లుల పాటను దాశరధి రాశారు.

చిత్రంలో సహజ సుందరమైన వాతావరణాన్ని కల్పించడానికి రాజమండ్రి దంపపోతవరం దగ్గర సెట్టింగ్స్ వేసి, పవిత్ర దీక్షతో వింధ్య ప్రాంతంలో పర్ణశాలలు నిర్మించి రాముని వనవాసానికి సంబంధించిన దృశ్యాలన్నిటినీ సహజంగానే చిత్రీకరించారు. అభినవ రంగస్థాయి బహుమతి పొందిన ఛాయాగ్రాహకుడు కె. యస్. ప్రసాద్ యీ ఈస్ట్ మన్ కలర్ చిత్రాన్ని కన్నుల విందుగా చిత్రీకరించారు.

వైకుంఠంలో సన్నివేశాలతో మొదలుకుని సీత పునః సందర్శనం కావటమనే సన్నివేశం దగ్గరనుంచి, తాటకివధ, యాగ సంరక్షణ, సీతాపహరణం, జటాయువధ, లంకా దహనం, పంచముఖాంజనేయుని విశ్వరూప సందర్శనం, వారధి నిర్మాణం, సంజీవిని తీసుకురావటం, రామరావణ యుద్ధం మొదలైన ట్రిక్ షాట్స్ ను రవికాంత్ నగాయిచ్ ఆశ్చర్యానందాలు కలిగేట్లు చిత్రీకరించారు.

రామునిగా శోభన్ బాబు, సీతగా చంద్రకళ, రావణునిగా ఎస్వీ రంగారావు, దశరధునిగా గుమ్మడి, హనుమగా అర్జా జనార్దనరావు, లక్ష్మణునిగా నాగరాజు, భరతునిగా చంద్రమోహన్, పరశురాముడుగా ముక్కామల, కైకగా జమున, మండోదరిగా కృష్ణకుమారి, శబరిగా [illegible], విశ్వామిత్రునిగా మాధవపెద్ది, వసిష్టునిగా నాగయ్య నటించారు.

మరువలేని బాణీలను కె. వి. మహదేవన్ కూర్చారు. కూర్పు: [illegible] కళ: ఎ. కె. శేఖర్, వాలి, స్టూడియో ప్రసాద్ ఎ. వి. యం., విక్రమ్. పుడితల లక్ష్మి ఫిలింస్.

మార్చి 8 న విడుదలవుతున్న ఈ చిత్రానికి దర్శకుడు: బాపు, నిర్మాత: పద్మాక్షి



'పిల్లా? పిడుగా?' చిత్రంలో విజయశ్రీ

చిత్ర సమీక్ష

మేరే అప్నే

భారీ సెట్టింగులతో, ప్రణయ సన్నివేశాలతో, కథతో ఏమాత్రం పొంతనలేని పాత్రలతో ప్రేక్షకుని జోకొట్టే చలనచిత్రాలు వుంఖాను వుంఖాలుగా విడుదల అవుతున్నాయి. అయితే యస్. సి. సిప్పీ సమర్పించిన "మేరే అప్నే" పైరాటికి ఏలక్షణమైంది.

ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకుని, ప్రేక్షకునిలో ఆలోచనలు రేకెత్తించగల చిత్రమిది.

సమాజంలో పిలయతాండవం చేస్తున్న దారిద్ర్యం, నిరుద్యోగం సమస్యలకు గురవుతున్న పెక్కుమంది యువకులు తప్పుత్రోవ నడుస్తున్నారు. అంతేకాదు, సామాజిక కట్టుబాట్లకు వెరచిన తల్లిదండ్రులచే వీధులలోకి త్రోసివేయబడిన పిల్లలు; పేదవారి పిల్లలు ఆప్యాయత అనురాగాలకు దూరమై పెరుగుతున్నారు. వీరిని తీర్చిదిద్దే శక్తిలేని యీ పెట్టుబడిదారీ సమాజం చిన్నప్పుడే ప్రక్కదోవ పట్టిస్తున్నది. మేరే అప్నే చిత్రకథ ప్రాతిపదిక యిది.

పురానా వ్యక్తులుగా రాజకీయాలను వ్యాపారంగా వినియోగిస్తున్న "నాయకులు" వున్నారు. "సంఘ వ్యతిరేక శక్తులు"గా పిలువబడుతున్న "రౌడీ"లకు డబ్బు ఆశ చూపి, స్వార్థ ప్రయోజనాలకోసం ప్రత్యర్థులను దెబ్బ తీసేందుకు వినియోగించుకుంటారు. "రౌడీలు" ఒకరి నొకరు కొట్టుకుంటారు హత్య చేసేందుకూడా వెనుదీయరు. యీ చిత్రం కథాంశాలలో యిది ఒకటి.

ఎదుటవారిని "మీరు నావారు" అని మంచిమాటలతో చేరదీసి, కలుషితమైన మనస్సుతో, తమ పనులను చక్కబెట్టుకొనలచే వారు అసంఖ్యాకులు — మేరే అప్నే ప్రేక్షకులకు వివరించే అంశాలలో యిది ఒకటి.

వర్తమానసమాజంలో యువకుల సమస్యను చిత్రించడానికి ఒక వృద్ధస్త్రీ పాత్రను అవలంబనగా చేసుకొని ఎంచుకున్న కథ అలాంటిది ఇంతవరకు. దానిని పెట్టు లాయిడ్ మీదకు పెలగా ఎక్కించాడు దర్శకుడు. పదునైన సంభాషణలు, పాత్రోచిత నటన చిత్రానికి మరింత మెరుగులు దిద్దాయి. గత వినయంతో పై దానిని వ్రాయటంకన్నా ప్రేక్షకులే తెరమీద చూడటం బావుంటుంది.

ఇప్పటికీ హీరోయిన్ పాత్రలో గ్లామరస్ గా కన్పించే మీనాకుమారి ముసలి పాత్రకు జీవం పోసింది. వినోద్ ఖన్నా, శత్రుఘ్న, సిన్హా, రమేష్ దేవ్ నటన యీ చిత్రంలో బావుంది.

హీరోగాని, హీరోయిన్ గాని, ప్రణయ గీతాలుగాని లేకపోవటం యీ చిత్రం ప్రత్యేకత.

ఆలోచనల రేకెత్తించే సమస్యలను దర్శకుడు గుల్జార్ బాగా చూపారు. అయితే చిత్రాన్ని సెంటిమెంటల్ గా ముగించారు.

ప్రతి ప్రేక్షకుడు తప్పనిసరిగా చూడవలసిన యీ చిత్రాన్ని ఆంధ్రలో అజంతా రిలీజ్ వారు విడుదల చేశారు.

చిత్రాన్ని చూసి థియేటర్ నుండి బయటకు వచ్చే ప్రేక్షకులను రెండు ప్రశ్నలు వెన్నాడుతాయి. మన తెలుగులో యిలాంటి చిత్రాలు ఎప్పుడు వస్తాయి? హింసను సృష్టించి ప్రోత్సహించే యీ సమాజం ఎన్నటికి మెరుగవుతుంది.

— ఎన్

మార్క్సిస్టుల విచ్ఛిన్నచర్యలు

(4వ పేజీ తరువాయి)

ఫ్యాక్టరీలో, లేదా ఆఫీసులో పోటీ యూనియన్లను ఏర్పరచి వాటిని ఎ. ఐ. టి. యు. సి కి అనుబంధింప చేయవలసిందిగా వారు కోరారు.

ఎ.ఐ.టి.యు.సి.లో చీలిక

కార్మికవర్గ సమరశీల ఐక్యతా కేంద్రంగా వుండే ఎ.ఐ.టి.యు.సి., తన స్వభావాన్ని విడిచి పెట్టుకోవాలని, పోటీయూనియన్లను ఆమోదించి పెట్టుబడిదారుల ప్రయోజనాలకు ఉపయోగపడే, పరస్పరం జరిగే కొట్లాటలను ఆమోదించమని కోరడమే. వారి కోర్కెలోని అంతరార్థం. అటువంటి కార్మిక వర్గ వ్యతిరేక కోర్కెను ఎ.ఐ.టి.యు.సి. ఆమోదించ నిరాకరించడంతో, ఎ. ఐ. టి. యు. సి. ని విచ్ఛిన్నం చెయ్యడానికి పూనుకున్నారు ఎ. ఐ. టి. యు. సి. "ప్రజాస్వామ్య రహితంగాను" "నిరంకుశ ధోరణితోను" "అధికార వైఖరితోను" వ్యవహరిస్తోందని దాడి చేయసాగారు. ఎ. ఐ. టి. యు. సి. జనరల్ కౌన్సిల్ అన్ని సమస్యలపైనా ఏకాభిప్రాయం ప్రాతిపదికపై తీర్మానాలు. నిర్ణయాలు ఆమోదిస్తున్నప్పటికి బూర్జువా పార్టీ, అంటే భారత జాతీయకాంగ్రెసునాయకత్వం 1947-48 సంవత్సరంలో చేసిన వాదనలనే, ఎ. ఐ. టి. యు. సి. నాయకత్వానికి వ్యతిరేకంగా మార్క్సిస్టుపార్టీ తిరిగి వల్లిస్తూ వచ్చింది. అయినప్పటికీ కూడా, వారు ఎ. ఐ. టి. యు. సి. నుండి బయటికి వెళ్ళిపోయి, పోటీసంస్థ సి. ఐ. టి. యు. ను ప్రారంభించింది.

ఎ. ఐ. టి. యు సి. ని విచ్ఛిన్నం చెయ్యడానికి ముందే, సమరశీల రైతాంగం యొక్క ఒకే ఒక అఖిల భారత కిసాన్ సభను వారు చీల్చారు. ఈ కిసాన్ సభ నాయకత్వం క్రిందనే 1948, 1949, 1953, 1955, 1959 సంవత్సరాలలో రైతాంగం అనేక వీరోచిత పోరాటాలు జరిపారు. ఎ. ఐ. టి. యు. సి. వలె కాకుండా, ఎ. ఐ. కె. ఎస్. ప్రధాన కేంద్ర బేధాలు 1963-64 సంవత్సరాల్లో, కిసాన్ సభను చీల్చిన సమయంలో మార్క్సిస్టు పార్టీ చేతుల్లో వుండి పోయాయి. ఆ సంస్థను చీల్చేందుకు మార్క్సిస్టులు ఏం చేశారు? అనేక రాష్ట్ర మహాసభల ఐక్యతను వారు ప్రత్యక్షంగా త్రోసిపుచ్చి, అవిభాజిత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం కిందవున్నాయనే అతి సామాన్యమైన కారణంచూపి, ఆయా రాష్ట్ర సంఘాలు చేర్చిన సభ్యత్వాన్ని ఆమోదించ నిరాకరించారు. కేంద్ర కిసాన్ కౌన్సిల్లో వారికి గల మెజారిటీని అవకాశంగా తీసుకుని, ఉన్నత సంస్థ అయిన అఖిలభారత కిసాన్ కమిటీలో వారికి మెజారిటీ వుందా లేదా అనేది సందేహాస్పదంగానే వున్నప్పటికీ). ఎ. ఐ. కె. సి. సమావేశం జరుపకుండానే సి. కె. సి. ద్వారా పై చర్యలు తీసుకున్నారు. కిసాన్ సభ ఐక్యంను కాపాడే నిమిత్తం, అందులో వున్న [illegible] మేరకు, ఎ. కె. సి. మెజారిటీ సభ్యులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కాని ఎ.ఐ.కె.సి లోని మార్క్సిస్టు పార్టీ సభ్యులు యీ సమావేశానికి రాకుండా గైర్హాజరయ్యారు.

ఇదే రకమైన విచ్ఛిన్నకర ఎత్తుగడను అవలంబించింది ఉపాధ్యాయుల, విద్యార్థుల, యువజన, మహిళా సంఘాలలో మార్క్సిస్టు పార్టీ విభేదించింది. ఏ ప్రజా సంఘంలో నైనప్పటికీ. ఆ సంఘాలలో అధికులు వేర్వేరు మార్క్సిస్టు పార్టీకి చెందివుండడాన్ని అవకాశంగా తీసుకుని, వారు ఏకపక్షంగా ఇతరులను బయటికి నెట్టివేశారు. వారు మైనారిటీగా వున్న ప్రజాసంఘాలనుండి తమకుతాముగానే వైదొలగి, పోటీ సంఘాలను ప్రారంభించారు.

"రివిజనిజాని"కి వ్యతిరేకంగా పోరాటం, మార్క్సిజం-లెనినిజాన్ని కాపాడుతున్నామనే ముసుగుతో వారు పైచర్యలకు పూనుకున్నారు.

అదే విధంగా మార్క్సిస్టుపార్టీ వామపక్ష ఐక్యతను పూర్తిగా విచ్ఛిన్నం చేసింది. పశ్చిమబెంగాల్లో, 1957 సాధారణ ఎన్నికలలో ఐక్యవామపక్ష సంఘటన పతాకంక్రింద పోరాడ్డం జరిగింది. ఈ వామపక్ష ఐక్యసంఘటన ఆహార కమిటీ పేరుతో ప్రజల ప్రజాస్వామ్య పోరాటాలు జరిపింది. కాని 1962లో పార్టీ చీలడానికి ముందే, భారతదేశంపై చైనా జరిపిన సైనికవాద దురాక్రమణ [illegible] కమ్యూనిస్టేతర వామపక్ష పార్టీలు, కమ్యూనిస్టులతో ఒకే సంఘటనలో కలిసి వుండడానికి నిరాకరించడంతో, ఐక్య వామపక్ష సంఘటన విచ్ఛిన్నమైపోయింది.

తర్వాత, ఆ ఐక్యత పునరుద్ధరించబడింది. కాని, 1967 లో, సాధారణ ఎన్నికల సందర్భంగా, కాంగ్రెసుతో పాటు, భారత కమ్యూనిస్టు పార్టీని, మార్క్సిస్టు పార్టీ తన ప్రధాన శత్రువుగా ప్రకటించింది. మార్క్సిస్టు పార్టీ పెత్తందారీ పాత్రను అంగీకరించేందుకు సిద్ధంగా వున్న కొన్ని వామపక్ష పార్టీలు, గ్రూపులతో కలిసి ఒక ప్రత్యేక సంఘటనను (ఐక్య వామపక్ష సంఘటన - ఐ.వా.సం.) స్థాపించింది.

ఆ స్థితిలో, భారత కమ్యూనిస్టు పార్టీ బంగ్లా కాంగ్రెసు, మరికొన్ని వామపక్ష పార్టీలు కలిసి ప్రత్యేక సంఘటనను (ప్రజా ఐక్య వామపక్ష సంఘటనను (ప్ర.ఐ.వా.సం.) స్థాపించవలసి వచ్చింది. ఎందుచేతనంటే, మార్క్సిస్టు పార్టీ అనుసరించే పెత్తందారీ వైఖరికి [illegible] చేయలేకపోవడమే అందుకు కారణం.

మార్క్సిస్టుపార్టీ నాయకులు [illegible] ఏ యితర రాష్ట్రంలోనూ లేదా కేంద్రంలోను కాంగ్రెసు గుత్తాధిపత్యం స్థానంలో ఆ గుత్తాధికారాన్ని నెలకొల్పుకోవటం అసాధ్యమైనప్పటికీ, పశ్చిమ బెంగాల్, కేరళలో తమ గుత్తాధిపత్యాన్ని నెలకొల్పుకోవాలని వాంఛిస్తున్న దృష్ట్యా. మార్క్సిస్టు పార్టీ నాయకులు యితర వామపక్ష పార్టీలను రద్దు చెయ్యాలనే తమ ఆకాంక్షను దాచుకోలేక పోతున్నారు. మిగతా భారతదేశాన్ని ఎవరు పరిపాలించినా, వారికి సహజంగానే అంత పట్టింపులేదు.

కాంగ్రెసును అధికారంనుండి దించివేయుటకు కమ్యూనిస్టుపార్టీతోసహా రెండు వామపక్ష సంఘటనలలోని అన్ని యితర పార్టీలు తమ ప్రధాన దాడిని కాంగ్రెసుపైనే కేంద్రీకరించాయి. ఈ పరిస్థితిలో యితర ఉన్నతస్థాయిలో కాంగ్రెసు వ్యతిరేకతను అనుసరిస్తామనే సాకుతో ప్రత్యేక సంఘటన ఏర్పాటుచెయ్యవలసిన అవశ్యకత లేదు. అయినప్పటికీ భారత కమ్యూనిస్టుపార్టీతో తమ విభేదాలను చారిత్రకప్రాతిపదికన కలిపి అది ఎల్లప్పుడూ కాంగ్రెసు అనుకూలంగానే వుంటుందని మార్క్సిస్టుపార్టీ తన ప్రచారాన్ని కొనసాగిస్తూనే వుంది. కమ్యూనిస్టు పార్టీకి తన ఎన్నికల సహకారం లేకుండా చేయడంద్వారా మాత్రమే. తాను ఒంటరిగానే పశ్చిమ బెంగాల్లో అధికారానికి రాగలననే ఆశతో, వామపక్షాల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి మార్క్సిస్టుపార్టీ తీవ్ర యత్నం చేసింది.

అందుకు అనుగుణంగానే, 1967 లో పశ్చిమ బెంగాల్లో ఎన్నికలలో పోరాడేందుకు కొన్ని ఇతర వామపక్ష గ్రూపులతో కలిసి ప్రత్యేక సంఘటనను నెలకొల్పింది. ఫలితం ఏమిటి? రెండు వామపక్ష సంఘటనలకు సమాన సంఖ్య సీట్లు లభించాయి, (ప్రజా ఐక్య వామపక్ష సంఘటనకు, మార్క్సిస్టుపార్టీ సంఘటనకంటే ఒక సీటు అదనంగా వచ్చింది). పశ్చిమ బెంగాల్ రాష్ట్ర శాసనసభలో ఉభయ సంఘటనలకు కలిపి మెజారిటీ వుంది, రాష్ట్రంలో తదుపరి ప్రభుత్వాలను ఏర్పరచడానికి కాంగ్రెసు, మార్క్సిస్టు పార్టీలు పెట్టుకున్న లక్ష్యాన్ని ఓటర్లు నిరాకరించారనే అంశం యీ ఫలితాలు ఋజువు పరచాయి.

ఎన్నికల అనంతరం, స్వభావ సిద్ధంగానే కమ్యూనిస్టుపార్టీ చొరవపై ప్రభుత్వ ఏర్పాటుకు, ప్రజా శత్రువులకు వ్యతిరేకంగా పోరాడేందుకు రెండు వామపక్ష సంఘటనలు కలిశాయి.

పశ్చిమ బెంగాల్లో 1969 తర్వాత జరిగిన మధ్యంతర ఎన్నికలలో కూడా 14 పార్టీలు, గ్రూపులతో కూడిన ఒకే ఐక్య సంఘటన కింద పోరాడటం జరిగింది. పర్యవసానంగా ఐక్య సంఘటనకు మహత్తర విజయం, కాంగ్రెసు చిత్తుగా ఓడిపోవడం సంభవించింది".

మొత్తం 280 సీట్లలో కాంగ్రెస్ కు కేవలం 55 సీటుమాత్రమే లభించగా, మిగిలిన సీటన్నీ ఐక్యసంఘటన గెలుచుకుంది. పశ్చిమబెంగాల్ ప్రజల ఉత్సాహాన్ని, ఆశలను, అత్యంత ఉన్నత శిఖరాలకు గొనిపోయే విధంగా ఐక్యసంఘటన ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది.

(ఇంకా ఉంది)

"సంపూర్ణ రామాయణం" చిత్రంలో ఒక సన్నివేశం

రాజమహల్ మార్చి విడుదల

లోగడ "మోసపు వీరుడు" "పట్టుకుంటే లక్ష" చిత్రాలను నిర్మించిన ప్రముఖ చలన చిత్ర నిర్మాత శ్రీ బి.ఏ. కృష్ణమూర్తి నిర్మించిన చిత్రం "రాజ మహల్". ఈ చిత్రాన్ని మార్చిలో రాజశ్రీ వారు ఆంధ్రలో విడుదలచేయనున్నారు.

ఇంతవరకు విడుదలైన క్రైమ్ చిత్రాలు కన్నా ప్రేక్షకులకు "రాజమహల్" చిత్రంలో ఒక ప్రత్యేకత కల్పించే స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందించారు.

విజయలలిత రెండు విభిన్న తత్వాలుగల పాత్రలు నటించింది. అంతేగాక కృష్ణ, కృష్ణంరాజు, రామదాసు, కె. వి. చలం, జ్యోతిలక్ష్మి, జయకుమారి, మరో నూతన నటి కుమారి శ్రీదేవి, వసుంధర, సువాణి, పెమ్మసాని రామకృష్ణ, జి. ఆంజనేయులు, టి. ఎన్. స్వామి, డా॥ శివరామకృష్ణయ్య, కె. కె. శర్మ, గోకిన రామారావు మొదలైన తారాగణం నటించారు.

కూర్పు, దర్శకత్వం - శ్రీ వి. హరినారాయణ, మాటలు-పి. విజయరత్నం, సంగీతం టి. పి. రాజా, కళ - శ్రీనివాసరావు కెమెరా. పాచ్చు, నృత్యాలు - జయరామ్, సంట్స్ - ఏ. ఆర్. భాష మొదలైన టెక్నీషియన్లు నిర్వహించిన యీ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే నిర్మాత - శ్రీ బి ఏ. కృష్ణమూర్తి. పబ్లిసిటీ ఇన్ ఛార్జి - ఎస్. మనోహర్.

'నైట్ ఇన్ కలకత్తా' ఫిబ్రవరి 19 విడుదల

'ప్రొఫెసర్ రాత్రులు' 'అందమైన రాత్రులు' వంటి చిత్రాలలాగా కలకత్తా భయంకర రాత్రులను చిత్రీకరించిన హిందీ చిత్రం "నైట్ ఇన్ కలకత్తా" ఈ నెల 19న శ్రీ దాలాజీ వారిద్వారా విడుదలవుతోంది. అంతు చిక్కని హత్యలు, హంతకులు, మత్తెక్కించే నైట్ క్లబ్ నాట్యాలు, థ్రిల్లింగ్ ఫైట్స్ గల ఈ నవీనతర చిత్రంలో భారత్ అవార్డు విజేత సంజీవ కుమార్, అందాల సిమి, సెక్స్ బాంబ్ జయశ్రీ టి. దేవకుమారి, భగవాన్ ముఖ్యపాత్రలు నటించారు, సంగీతం ఉషా ఖన్నా.

'సీమ' చిత్రంలో భారతి

"రైతుకుటుంబం" చిత్రంలో అనిత, నాగేశ్వరరావు

జీ.ఈ.సీ.
పంపు, మోటరుల వల్ల
పొలంలో జలం చేతిలో డబ్బు
జీ.ఈ.సీ. మోటర్లు పనిచేస్తున్నా, చల్లగానే ఉంటాయి
జీ.ఈ.సీ. అంటే గ్యారంటీ
మా డీలర్లు మీకు సేవచేయ సర్వసన్నద్ధులు
డీటీసీ 80 స్టార్టరు.
ఫ్లెక్సిబుల్ కప్లింగు పంపు అండ్ మోటారు సెట్టు.
ప్రొటెక్టెడ్ టైపు స్క్విరల్ కేజ్ మోటారు.
TRADE MARK GEC PERMITTED USER—THE GENERAL ELECTRIC CO. OF INDIA LIMITED
iam-GEC. 1/70TEL

GEC ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ భువనేశ్వర్, పాట్నా, కాన్పూరు, న్యూ ఢిల్లీ.
జైపూరు, చండీఘర్, మద్రాసు, బెంగుళూరు, కోయంబత్తూరు, సికింద్రాబాద్, ఎర్నాకులం, బొంబాయి, అహ్మదాబాద్, నాగపూరు, జబల్ పూరు.

: ఆంధ్రప్రదేశ్ కు డీలర్లు :

★ శ్రీ కుసుమహరనాథ్ ఇంజనీరింగు కంపెనీ, మెయిన్ రోడ్, శ్రీకాకుళం. ★ దివస్ ఇంజనీరింగు కం: ఎం.జి.రోడ్, దాబాగార్డెన్స్, విజయనగరం. ★ దార పార్వతీశ్వరరావు, జగ్గంపేట, వయా పెద్దాపురం, జగ్గంపేట(పెద్దాపురం). ★ చౌదరి అగ్రికల్చరల్ ఏజన్సీస్, మెయిన్ రోడ్, రాజమండ్రి. ★ వేణుగోపాల్ ఇంజనీరింగ్ కంపెనీ, మెయిన్ రోడ్, నిడదవోలు. ★ ఆర్. అమ్మిరాజు అండ్ బ్రదర్స్, నిడదవోలు (రణుకు). ★ శ్రీ కమల ఏజన్సీస్, మెయిన్ రోడ్, తాడేపల్లిగూడెం. ★ పి. శివరామయ్య అండ్ సన్స్, కాన్వెంట్ వీధి, విజయవాడ. ★ దియునైటెడ్ ఎలక్ట్రిక్ కంపెనీ, ఆంధ్రరత్న రోడ్, చీరాల. ★ విజయ ఇంజనీరింగ్ కంపెనీ, ఉయ్యాలకలవ వీధి, నెల్లూరు. ★ గోవర్ధన్ ట్రేడర్స్, హైరోడ్, చిత్తూరు. ★ పద్మజ ఏజన్సీస్, నేతాజీరోడ్, తిరుపతి. ★ శ్రీరాం ఎంటర్ ప్రైజెస్, కోనేటివీధి, ప్రొద్దుటూరు. ★ వెంకటశివ ఎలక్ట్రికల్స్, కడప. ★ లక్ష్మి ట్రేడింగ కార్పొరేషన్, మున్సిపల్ బిల్డింగ్, న్యూటౌన్, అనంతపూర్. ★ ది రాయలసీమ ఏజన్సీస్, సుభాష్ రోడ్, అనంతపూర్. ★ శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్ స్టోర్స్, బస్ స్టాండ్, గుంతకల్. ★ మసూది సుబ్బయ్యశెట్టి, పత్తికొండ. ★ వెంకటేశ్వర ఏజన్సీస్, సినిమాసెంటర్, ఎమ్మిగనూరు. ★ శ్రీ సత్యనారాయణస్వామి ఎలక్ట్రికల్ & ఇంజనీరింగ్ కంపెనీ, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు. ★ బ్రదర్స్ కార్పొరేషన్, జహీరాబాద్, మెదక్ జిల్లా. ★ ప్రతాప్ ఎలక్ట్రికల్ వర్క్స్, నకిరేకల్, నల్గొండ. ★ ప్రీమియర్ ఎలక్ట్రికల్స్, జె.పి.యన్.రోడ్, వరంగల్. ★ వెంకటేశ్వర హార్డ్ వేర్ కంపెనీ, నిజామాబాద్. ★ విశ్వవెంకట ఇంజనీరింగ్ కంపెనీ, నిజామాబాద్. ★ నాలుమచ్చు కొండయ్య అండ్ కంపెనీ, ఉస్మాన్ గంజ్, కరీంనగర్. ★ వినోద్ కుమార్ అండ్ బ్రదర్స్, బోథ్, అదిలాబాద్ జిల్లా. ★ ఉషా ఇంజనీరింగ్ కంపెనీ, బస్ స్టాండ్, నిర్మల్. ★ సరస్వతి ఫెర్టిలైజర్స్ & ఫుడ్ గ్రైన్స్ డీలర్స్, జనగాం, వరంగల్ జిల్లా.

విశాలాంధ్ర

1972 ఫిబ్రవరి 17 గురువారం

మంచినీటికి నోచుకోని మన గ్రామాలు

మన దేశంలో నదులకు, అందులో పుణ్యనదులకు కొదువలేదు. కుంభ మేళాలు పుష్కరాలూ మొదలైన మహా పర్వాల సందర్భాల్లో పాపాలను కడిగివేసుకోడానికి, పుణ్యాలు సంపాదించుకోవడానికి ఉపయోగపడటంలో వాటికవే సాటి!

కాని దురదృష్టం ఏమంటే ఈ దేశంలోని కోటానుకోట్ల ప్రజలకు త్రాగేందుకు పరిశుభ్రమైన మంచినీరే లేదు. అదే మన దేశం గొప్పతనం యేమో!

ఇదంతా భగవదేచ్ఛ విధివిలాసం - ఇంతవరకే ప్రాప్తి అని శతాబ్దాలుగా శుష్కవేదాంత తమస్సులోపడి కూచున్నాంటే - ఆధునిక విజ్ఞానం అందుబాటులో లేదు కనుక - ఈ కర్మభూమి - కర్మ - ఇలా కాలిపోయిందని అనుకోవచ్చు.

రాజకీయదాస్యం తొలగి మనదేశం స్వాతంత్ర్యం పొంది 24 సంవత్సరాలైన తరువాత కూడా ఈ దేశంలో నీనం మంచినీటికి నోచుకోని గ్రామాలు కోకొల్లలు. జీవనదులు ఒకవైపున ప్రవహిస్తూనే వుంటాయి వాటి ఒడ్డునవున్న గ్రామాలకు సైతం ఆ నీళ్ళు అందుబాటులో వుండవు ఇక నదీప్రవాహాలు లేని ప్రాంతాలలో భూగర్భ జలనిధుల వినియోగం సంగతి ఎందుకు?

దేశంలోని 5 లక్షల గ్రామాలలో నాల్గవ ప్రణాళిక ముగిసేసరికి 70 వేల గ్రామాలకు మాత్రమే మంచినీటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఇటీవల ప్రణాళికా సంఘం జరిపిన ఒక పరిశీలనను బట్టి వెల్లడైంది.

నాల్గవ ప్రణాళికలో మంచినీటి సౌకర్యాలకు రు. 125 కోట్లు కేటాయించారట. కాని ఈ మొత్తం ఎలా ఖర్చుచేయాలో తెలియక నిర్దిష్ట పథకాలులేక అలాగే ఉండిపోయిందట!

ప్రణాళికలు అమలు చేయడంలో కాంగ్రెస్ పాలకులు ప్రదర్శించుతున్న సామర్థ్యానికి, చాకచక్యానికి బహుశా ఇంతకంటే మంచి ఉదాహరణ మరి అక్కరలేదు!

కేటాయించిన నిధులే తక్కువ ఆ స్వల్ప నిధులుకూడా మురగబెట్టడంలో మన ప్రభుత్వ యంత్రాంగానికున్న సామర్థ్యం సాటిలేనిది!

ఈ నత్తనడక వేగంలో మన దేశంలోని మొత్తం గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి మరో 40 యేళ్లు అంటే ముంచుమించు ఒక అర్థశతాబ్దం పట్టవచ్చు.

నాల్గవ ప్రణాళికాంతానికి అన్ని గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పిస్తామని బొంబాయి కాంగ్రెస్ మహాసభలో పాలకులు చెప్పిన మాట - నీటిమూటగానే మిగిలిపోతున్నది

కాంగ్రెస్ పాలకుల వాగ్దానాలకు ఆచరణకు ఉన్న తేడా ఇంత అనల్పంగా ఉంది.

బంగ్లాదేశ్ ఆవిర్భావం ప్రపంచానికి గుణపాఠం

— సెనెటర్ కెన్నెడీ ఉద్ఘాటన

ఢాకా, ఫిబ్రవరి 14

బంగ్లాదేశ్ ఆవిర్భావం ప్రపంచానికి కొత్త గుణపాఠాన్ని నేర్పిందని అమెరికా సెనెటర్ ఎడ్వర్డ్ కెన్నెడీ ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

అమెరికా ప్రజలతోసహా ప్రపంచ ప్రజలంతా బంగ్లాదేశ్ ఆవిర్భావాన్ని హర్షిస్తున్నారని వీరోచిత బంగ్లా ప్రజలను అమెరికా ప్రజల తరపున అభినందించేందుకే తాను బంగ్లాదేశ్ వచ్చానని కెన్నెడీ చెప్పారు.

విశ్వవిద్యాలయంలో కెన్నెడీకి ఘన స్వాగతం లభించింది. షేక్ ముజిబ్ బంగ్లాదేశ్‌కు తగిన నాయకుడని కెన్నడీ ప్రశంసించారు. బంగ్లాను గుర్తించకుండా కళ్ళుమూసుకున్న అమెరికా ప్రభుత్వ వైఖరికి ఆయన విచారం ప్రకటించారు.

బంగ్లాదేశ్ విముక్తి పోరాటం జరుగుతున్న కాలంలోనే బంగ్లాదేశ్‌ను దర్శించాలని తాను ప్రయత్నించానని అయితే పాకిస్తాన్ ప్రభుత్వం అవరోధాలు కల్పించి భగ్నం చేసిందని ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్ విముక్తి పోరాట కాలంలో పూర్తి తోడ్పాటు ఇచ్చిన కెన్నెడీకి ఢాకా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, విద్యార్థి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచంలో ఎక్కడ విముక్తి పోరాటాలు జరుగుతున్నప్పటికీ కెన్నెడీకుటుంబం ఇస్తున్న తోడ్పాటుపట్ల ఆ కుటుంబమంటే తమకు ఎంతో గౌరవాభిమానాలు ఉన్నాయని విద్యార్థి నాయకులు తెలిపారు. దాదాపు 10 వేలమంది విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. "కొన్ని ప్రభుత్వాలు మిమ్మల్ని గుర్తించకపోవచ్చు. కాని మీ విముక్తి విజయాన్ని హర్షిస్తున్న కోట్లాది అమెరికన్ ప్రజల తరపున అభినందనలు తెలిపేందుకు వచ్చాను అని కెన్నెడీ హర్షధ్వానాలు, జైబంగ్లా నినాదాల మధ్య చెప్పారు. అమెరికన్ ప్రజలు మిమ్మల్ని చూసి గర్విస్తున్నారు అని ఆయన చెప్పారు.

కెన్నెడీకి ఇంటర్నేషనల్ హోటల్‌లో బంగ్లామంత్రి కామరుజ్జమాన్ విందుచేశారు. వాణిజ్యమంత్రి సిద్దికి ప్రభృతులు హాజరయ్యారు.

బంగ్లా విముక్తి పోరాట కాలంలో అమెరికాలో బంగ్లా ప్రజల తరపున నిలబడ్డ కెన్నెడీకి వారు తమ కృతజ్ఞతలు తెలిపారు.

ఢాకాలోను పరిసర ప్రాంతాలలోను పాక్ సైనికులు సామూహిక హత్యలు జరిపిన ప్రదేశాలను కామరుజ్జమాన్ కెన్నెడీకి చూపించారు.

నరెల్ సబ్ డివిజన్‌లో 10 వేలమంది హత్య

పాక్ సైన్యాలచే

ఢాకా, ఫిబ్రవరి 15

జెస్సోర్ జిల్లాలోని నరైల్ సబ్-డివిజన్‌లో పాక్ ఆక్రమణ సైన్యాలు 10 వేలమంది పౌరులను హత్య చేసినట్లు అనధికార ఆధారాలద్వారా తెలుస్తున్నది. వీరిలో 4 వేలమంది యువకులున్నారు.

సబ్-డివిజన్‌లోని రెండు వేల గృహాలను పాక్ సైన్యాలు నాశనం చేశాయి.

చౌదాగ్రామ్‌లో 2 వేల మంది పౌరుల హత్య

కొమిల్లా జిల్లా సరిహద్దు పట్టణమైన చౌదాగ్రామ్‌లో 2 వేల మంది పౌరులను హత్య చేసినట్లు, 5 వేల గృహాలను నాశనం చేసినట్లు కూడ అంచనా వేశారు.

ఈ పట్టణంలోకి సమీప గ్రామాలనుంచి యువకులను తీసుకువచ్చి కాన్సెంట్రేషన్ శిబిరాలలో వుంచి పాక్ సైన్యం మూకుమ్మడి హత్యాకాండ జరిపింది.

జాతీయ అసెంబ్లీ సభ్యులైన మీర్ హుస్సేన్‌ను, మరో 1000 మంది పౌరులను హత్యచేసి మరొక ప్రాంతంలో పూడ్చి పెట్టారు.

రాజషాహి జిల్లాలోని నౌగాన్ పట్టణ ప్రాంతంలో పందలాది మృతదేహాలు కనుగొనబడ్డాయి.

మార్క్సిస్టుపార్టీ నిజస్వరూపం

ఐక్య కార్మికోద్యమంలో విచ్ఛిన్న చర్యలు

(నిన్నటి సంచిక తరువాయి)

భవానీసేన్

"భారత దేశంలోని వివిధ జాతులకు చెందిన ప్రజల ఐచ్ఛిక కలయికగా జనతంత్ర ప్రజాస్వామిక భారత్ ఉంటుంది. యీ క్రింద వివరించినట్లుగా ప్రజాస్వామిక వ్యవస్థ స్వరూపాన్ని అభివృద్ధి చేయడానికి, దేశంలోని వివిధ జాతులకు వాస్తవమైన సమానత్వం, స్వతంత్ర ప్రతిపత్తి ప్రాతిపదికపై ఉండే భారత యూనియన్ ఐక్యతను కాపాడటానికి, అభివృద్ధి చేయడానికి మార్క్సిస్టుపార్టీ కృషి చేస్తుంది అన్నివిధాలైన విచ్ఛిన్నకర వేర్పాటు ధోరణులను మార్క్సిస్టుపార్టీ వ్యతిరేకం.

ఐచ్ఛిక యూనియన్ అని వారు పేర్కొనినప్పుడు వారి దృష్టిలో విడిపోయే హక్కుకూడా విభాగాలకు ఉందోలేదో వారి తీర్మానం స్పష్టీకరించటం లేదు - జాతుల స్వయం నిర్ణయాధికారాన్ని గురించిన లెనిన్ సూత్రీకరణ ప్రకారం స్వయం నిర్ణయాధికారంలో విడిపోయే హక్కుకూడా ఇమిడి ఉంది. అయితే, నిర్దిష్ట చారిత్రక పరిస్థితులతో సంబంధం లేకుండా విడిపోయేహక్కును అమలుజరపటానికి మార్క్స్ లెనిన్ వ్యతిరేకం పైన వివరించేహక్కు వర్తింపకుండాఉండటానికి గాను భారత దేశంలో ఉన్న జాతులకేమైనా ప్రత్యేక లక్షణాలున్నాయా అనే అంశాన్ని మార్క్సిస్టుపార్టీ చెప్పదు ఇతరవర్గాలవేర్పాటు ఉద్యమాలను వ్యతిరేకిస్తున్నట్లు తీర్మానం చేసినప్పటికీ, అసలు ప్రశ్నకు వీరు సమాధానం ఇవ్వటం లేదు. ఎందుకంటే, విడిపోయే హక్కును ఆచరణలో విడిపోవటానికి లెనినిజం స్పష్టంగా తేడా చూపిస్తున్నది కనుక.

ఏదృష్ట్యా భారత యూనియన్ "ఐచ్ఛిక మైంది"? ఐచ్ఛిక కలయిక అనేది అంగీకృత "జాతుల"యొక్క సమ్మేళనమే "అంగీకార" మనే దాని అర్థం, అంగీకారాన్ని ఉపసంహరించటం లేదా నిలిపి ఉంచుకునే హక్కు వారికి ఉంది. దీని అర్థం విడిపోయే హక్కు ఉండటమే. విడిపోయే హక్కుతో సహా స్వయంనిర్ణయాధికారం అనేది మార్క్సిస్టు పార్టీ అర్థం అనే అనుమానాన్ని పశ్చిమబెంగాలును "కేంద్రవలసప్రాంతం"గా వర్ణిస్తున్న అనేకమంది మార్క్సిస్టు నాయకుల ప్రసంగాలు బలపరుస్తున్నది. "కేంద్రరాష్ట్రసంఘర్షణ" "ఇందిరా-యాహ్యా ఏక్ హై" (ఇందిరా యాహ్యా ఒక్కటే) అనే నినాదాల పునరుక్తి ఈ అనుమానాన్నే దృఢపరుస్తున్నది.

విడిపోవటాన్ని మార్క్సిస్టుపార్టీ సమర్థిస్తున్నదా అనేది ఇక్కడ ప్రశ్నకాదు; "ఐచ్ఛిక కలయిక" అన్న భారత దేశం గురించిన భావనలోని విడదీయరాని అంశంగా విడిపోయే హక్కును ఆ పార్టీ వాదిస్తున్నదా అనేది ఇక్కడ ప్రశ్న. ఈ ప్రశ్నకు సంబంధించి ఉన్న అస్పష్టతను, "ద్వంద్వార్థ భాష" (యుసోపియన్ భాష) ఉపయోగించినందును అవకాశవాద అర్థాలద్వారా నిస్సందేహంగానే వివరించవచ్చు. లేదా భారత ఐక్యత యొక్క ప్రత్యేక లక్షణాలను "ఐచ్ఛిక కలయిక" అనే అర్థాన్ని అర్థం చేసుకోలేని అసమర్థత. ఆలోచనా గందరగోళమన్నా అయి ఉండాలి.

చారిత్రకంగా భారతదేశంలోని పత్య విభాగాలు. (భాషా, సాంస్కృతిక విభాగాలు) ఈ జాతులలోని ఏ ఒక్క జాతి బలత్కారం వల్ల చేరవుగాలేదు, కాని వీటిని మొదట బ్రిటిష్ పాలనలో లొంగదీసుకున్నారు.

ఆ తరువాత ఒకే పాలనక్రింద వీటిని కలిపారు. అప్పటినుండి, పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం అవతరణ, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సమిష్టి పోరాటం యీ జాతులన్నిటినీ కలిపి సమైక్య భారత జాతీయతగా రూపొందించాయి.

వైవిధ్యంలోని సమిష్టి సాంస్కృతిక వారసత్వం, సమిష్టి మానసిక ప్రవృత్తి ఈ సమ్మిళిత భారతజాతీయతకు ప్రధానమైన చారిత్రక పునాది, భారత జాతీయ పరిణామం రెండు విధాల జరిగింది. సమిష్టి చరిత్ర, సమిష్టిసాంస్కృతికపునాది. సమిష్టి మానసిక ప్రవృత్తి రూపాల చేదోడువాదోడుగా ప్రత్యేక భాషా, సాంస్కృతిక విభాగాల పెరుగుదల. పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం యొక్క అసమాన అభివృద్ధి అద్వంద్వ పరిణామాన్ని తీవ్రం చేసింది. కాని అత్యంత ప్రధాన పరిణామ మేమంటే విదేశ ఆధిపత్యానికి వ్యతిరేకంగా సాగిన దీర్ఘకాలిక సామ్రాజ్య వ్యతిరేక పోరాటాలలో జనించిన భారత దేశ సర్వసాధారణ సమిష్టిజాతీయతత్వం స్వాతంత్ర్యానంతరం గుత్తపెట్టుబడిదారులు తమ లాభాల అన్వేషణలో పెట్టుబడి రంగాలను ఎన్నుకోవటంలో విచక్షణ చూపారు. కేంద్ర ప్రభుత్వం దీని కనుగుణ్యంగా పరిపాలనా విధానాలను అవలంబించింది. ఆ విధంగా కేంద్రంతో ప్రాంతీయ విభేదాలు ఘర్షణలు పెరిగాయి.

అందుచేతనే, భారతదేశ "భౌగోళిక సమగ్రత" "ఘన జాతి జీవిత అంతర్గత ఐక్యత"లను గురించి భారత కమ్యూనిస్టు పార్టీ తన కార్యక్రమం (ప్రోగ్రామ్)లో నొక్కిచెప్పింది. "భారత యూనియన్‌లో భాగాలుగావున్న వివిధ రాష్ట్రాలు వాటి సమగ్ర ఆర్థిక సాంస్కృతిక అభివృద్ధి ప్రయోజనాల రీత్యా రాష్ట్ర స్థాయిలో విస్తృత అధికారాలు, అధికంగా ఆర్థిక వనరులు కల్పించాలి"

భారత దేశం అనేది ఒక "ఐచ్ఛిక కలయిక" అని భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం [illegible] వర్ణించలేదు.

భారత దేశం ఒక "ఐచ్ఛిక కలయిక" అనే భావనుండి "వేర్పాటువాదం" జనించ వచ్చు. మార్క్సిస్టుపార్టీ తీసుకున్న ఈ గందరగోళ వైఖరి వాస్తవానికి, భారతజాతి సమగ్రతను విరోధించే విచ్ఛిన్నకర ధోరణులకు తోడ్పడుతున్నది, అటువంటి ధోరణులను వినియోగించుకునేందుకే అసలు మార్క్సిస్టుల వైఖరి ఉద్దేశింపబడింది.

వాస్తవానికి, "జనప్రజాతంత్ర విప్లవం" అనే తప్పుడు అవగాహనపై ఆధారపడిన మార్క్సిస్టుపార్టీ కార్యక్రమం ఆధారంగానే, విచ్ఛిన్నకర చర్యలు కొనసాగించబడుతున్నాయి. పార్టీని చీల్చిన తర్వాత, మార్క్సిస్టుపార్టీ నాయకులు భారతదేశంలోని ప్రతి ప్రజాసంఘాన్ని చీల్చారు. అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు, అఖిలభారత కిసాన్‌సభ వారి విచ్ఛిన్నచర్యలకు అత్యంతంగా గురయ్యాయి.

పైన పేర్కొన్న సంఘాలు, యువజన మహిళా, ఉపాధ్యాయ వగైరా వంటి సంఘాలు, కమ్యూనిస్టు పార్టీ చీలిపోవడానికి ముందు, దీర్ఘకాలంపాటు కొనసాగించిన సమరశీల పోరాటాలలో పార్టీ నాయకత్వం క్రింద నిర్మించబడ్డాయి. 1946 వరకు భారత జాతీయ కాంగ్రెసు, ప్రజా ఉద్యమాలు, ప్రజాసంఘాల ప్రధాన [illegible] వుండేది. 1947 లో జాతీయ స్వాతంత్ర్య సముపార్జనానంతరం, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులోని కాంగ్రెసు విభాగం, ఐక్యకార్మికవర్గ సంస్థ అయిన ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌ను చీల్చి, భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును నెలకొల్పింది. తర్వాత కమ్యూనిస్టు పార్టీ మినహా వామపక్ష శిబిరంలోని ప్రతిపార్టీ అదే పద్ధతిని అనుసరించాయి. వాటిలో ప్రతిఒక్కపార్టీ తమ పార్టీ విధానానికి అనుగుణంగా కార్మికవర్గ విభజనను ఒడిగట్టాయి. అయినప్పటికీ, అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు సజీవంగా వుంటూ ఎక్కువ బలాన్ని చేకూర్చుకుంది.

1970లో అంతకుముందు పెన్నడూలేనివిధంగా కార్మికవర్గానికి అత్యంత అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నతరుణంలో ట్రేడ్ యూనియన్ ఐక్యతకు కమ్యూనిస్టుపార్టీ తిరిగి తీవ్రంగా కృషిచేస్తున్న సమయంలో, మార్క్సిస్టుపార్టీ నాయకులు, అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుపై మరొక తీవ్రమైన దెబ్బతీశారు. వారు ఎ. ఐ. టి. యు. సి. నుండి బయటకు వెళ్ళిపోయి, సి. ఐ. టి. యు. అనేపేరుతో ఒక ప్రత్యేక సంస్థను స్థాపించారు.

ఎ. ఐ. టి. యు. సి.ని చీల్చడానికి వారు చెప్పిన సాకు ఏమిటి? ఎ. ఐ. టి. యు. సి. నిబంధనావళిని మార్చి, ఒకే పరిశ్రమలో

(మిగతా 3 వ పేజీలో)

కేసోరాం సిమెంటు ఫ్యాక్టరీలో అమరణ నిరాహారదీక్ష

ఎ. ఐ. టి. యు. సి యూనియన్ తోడ్పాటు

గోదావరిఖని, ఫిబ్రవరి 16

బసంత్‌నగర్‌లోని కేసోరాం సిమెంటు ఫ్యాక్టరీలో అకారణంగా శ్రీ మోహనరావు అనే టర్నర్‌ను పనినుండి తొలగించిన కారణంగా స్థానిక ఐ. ఎన్. టి. యు. సి. యూనియన్ అధ్యక్షుడు శ్రీ జోసెఫ్, శ్రీ మోహన్‌రావు జనవరి 31 నుండి ఫ్యాక్టరీ గేటుముందు అమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధమైన బసంత్‌నగర్ సిమెంటు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ మాదిరెడ్డి భాస్కరరావు నిరాహారదీక్ష చేస్తున్నవారిని ఎప్పటికప్పుడు పరామర్శిస్తున్నారు.

రోజురోజుకూ శ్రీ జోసెఫ్ ఆరోగ్యం క్షీణిస్తున్న దృష్ట్యా ఈనెల 8న ఎ. ఐ. టి. యు. సి. కి చెందిన యూనియన్ ఉపాధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు రాపు, అల్లాందర్, ఐ. ఎన్. టి. యు. సి తరపున శ్రీ అమీరుద్దీన్‌బాబు, శ్రీ రఘురాములు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును మంథెనలో కలుసుకొని శ్రీ జోసెఫ్ పరిస్థితి చాలా ప్రమాదకరంగా వున్నందున ఆయన ప్రాణాలు కాపాడటం అవసరమని, కార్మికుల న్యాయమైన డిమాండ్లతో యిచ్చిన సమ్మె నోటీసు పట్ల మేనేజిమెంటు మొండి వైఖరి అవలంబిస్తున్నందున యీ వివాదంలో తాముకూడా జోక్యం చేసుకోవాలని కోరారు. డిమాండ్లతో కూడిన మెమోరాండంను ముఖ్యమంత్రికిచ్చారు.

దానిపై ముఖ్యమంత్రి కార్మికశాఖ కార్యదర్శితో మాట్లాడి మేనేజిమెంటు, యూనియన్ ప్రతినిధులను హైదరాబాద్‌లో సమావేశ పరచి ఎలాగైనా యజమానులు అంగీకారానికి వచ్చేలా చేస్తానని హామీ యిచ్చారు.

కాని నేటి వరకు అలాంటి సమావేశం ఏర్పాటు కాలేదు. శ్రీ జోసెఫ్ పరిస్థితి చాలా ప్రమాదంగా వున్నదని డాక్టరు చెపుతున్నందున కార్మికులు ఆందోళన చెందుతున్నారు మేనేజిమెంటు మాత్రం తనకేమీ పట్టనట్లుగా వుంది.

కార్మికుల న్యాయమైన డిమాండ్ల పట్ల మేనేజిమెంటు చూపుతున్న మొండివైఖరిని గమనించి, కొనవూపిరితోవున్న కార్మికనాయకుని ప్రాణాలు కాపాడే బాధ్యతను గుర్తించి వెంటనే ఈ వివాదంపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని శ్రీ మోహన్‌రావును తిరిగి పనిలో పెట్టుకొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎ. ఐ. టి. సి. కి అనుబంధమైన బసంత్‌నగర్ సిమెంటు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మాదిరెడ్డి భాస్కరరావు ఒక ప్రకటనలో కోరారు.

తెలంగాణా ప్రజల విముక్తికై పోరాడిన

కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థినే గెలిపించండి

మోత్కూరుసభలో తెలంగాణా పోరాట నేత శ్రీ రావి నారాయణరెడ్డి విజ్ఞప్తి

మోత్కూరు, ఫిబ్రవరి 16

తెలంగాణాలో నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తెలంగాణా ప్రజల విముక్తికోసం, ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడిన కమ్యూనిస్టులకే తెలంగాణా ప్రజల ఓటడిగే హక్కుందని, యీ వాస్తవాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టుఅభ్యర్థిని గెలిపించాలని తెలంగాణా పోరాట నేత శ్రీ రావి నారాయణరెడ్డి మోత్కూరు సభలో విజ్ఞప్తి చేశారు.

నల్గొండజిల్లా రామన్నపేట తాలూకా మోత్కూరులో రామన్నపేట నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వి. నర్సింహ విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 8న యీ బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ డి. సోమయ్య అధ్యక్షత వహించారు. సభలో మూడువేలమంది ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ రావి నారాయణరెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణా ప్రజల హక్కులకోసం 1938లో పెద్ద ఎత్తున సత్యాగ్రహం నిర్వహించి, పోరాటాలు నడిపింది కమ్యూనిస్టుపార్టీయనీ, ఆనాడు తెలంగాణా ప్రజలపై జరుగుతున్న నైజాం నిరంకుశత్వాన్ని గురించి గాని, జమీందారీ, ఫ్యూడల్, భూస్వామ్య, దోపిడీ పద్ధతి విధానాల గురించిగాని ఈనాటికాంగ్రెస్ నాయకులుఆనాడు పల్లెత్తుమాట మాట్లాడలేదన్నారు. పైగా నైజాం నిరంకుశ దుష్ట పరిపాలనకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రజల విముక్తికోసం 1947 లో కమ్యూనిస్టుపార్టీ నడిపిన వీరోచిత పోరాటాన్ని మాటునవుండి విచ్ఛిన్నం చెయటానికి ప్రయత్నించి పుణ్యం కట్టుకున్నారనీ, ఆ ఫలితంగా 3 వేల మంది కమ్యూనిస్టు రైతు బిడ్డలు నేలకొరిగారనీ, అయినప్పటికీ కమ్యూనిస్టుపార్టీ అకుంఠితదీక్షతో త్యాగనిరతితో పోరాటాన్ని నడిపి నైజాం-ఫ్యూడల్ నిరంకుశత్వాన్ని, జాగీర్దారీ, జమీందారీ వెట్టిచాకిరీ విధానాలను నిర్మూలించి తెలంగాణా ప్రజలను విముక్తి చేసిందని విశదీకరించారు.

ఆయన యింకా యిలా అన్నారు:

ఆనాటినుండి కమ్యూనిస్టుపార్టీ అధికారంలోకి రాకపోయినప్పటికీ ప్రజాసమస్యలపై బలమైన ఉద్యమాలు నిర్మించి అనేక పోరాటాలు నడుపుతున్నది సోషలిస్టు వ్యవస్థాపనకై కృషి చేస్తున్నది. అందుకే ప్రజలను ఓటడిగే హక్కు కమ్యూనిస్టులకు వుందని విజ్ఞప్తి చేస్తున్నాను. కమ్యూనిస్టులమైన మాకు మాటకట్టు వాగ్దానాలతో పనిలేదు. మేము చెప్పిందల్లా మా అధికారంలోకి వచ్చిన కేరళ రాష్ట్రంలో ఆచరిస్తున్నాం.

కాని అధికారంలో వున్న కాంగ్రెసు పార్టీ ప్రజల ముందుంచే 'సోషలిస్టు' వాగ్దానాలకు ఆచరణలో [illegible] పెట్టుబడిదారీ విధానాలకు సాయపడేదిగా వుండటంవల్ల దేశంలో అనేక దుష్పరిణామాలెదురయ్యాయి. సోషలిజం అంటూనే పారిశ్రామిక అభివృద్ధిపేర మిశ్రమ పారిశ్రామిక విధానాన్ని చేపట్టారు. దేశం స్వయంపోషకం కావాలంటూనే కేంద్ర భూమిలు వ్యవహారాల కమీషన్ సూచించిన భూగరిష్టపరిమితిని కాంగ్రెసుపార్టీ అధికారంలో వున్న కాంగ్రెసు ముఖ్యమంత్రులే వ్యతిరేకించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు భూస్వాములకు అండగా వుంది. 25 ఏళ్ళ యీ కాంగ్రెసు పాలనలో కాగడా వేసి వెదికినా ఎక్కడా సోషలిజం ఛాయలు కన్పించడం లేదు.

రామన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ కాశీరాం హరిజనుడైతే కావచ్చు, కానీ వీరు ఏ సిద్ధాంతాలను ఆకళింపు చేసుకొని ఆచరిస్తున్నారో ఆలోచించాలి, అని శ్రీ నారాయణరెడ్డి అంటూ పేదలప్రతినిధిగా పోటీ చేస్తున్న కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వి. నర్సింహను గెలిపించి బలమైన ప్రతిపక్షాన్ని నిలబెట్టడానికి తోడ్పడాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తర్వాత కమ్యూనిస్టు అభ్యర్థిని గెల్పించాలని కోరుతూ శ్రీ ఎం. ప్రకాశ్ ప్రసంగించారు. అనంతరం జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డి ఉపన్యసిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు పార్టీ భూస్వాములకు అండగా నిలబడి, వారి ప్రయోజనాలకే కృషి చేస్తున్నదని విమర్శించారు. ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించకుండా మిల్లర్లకు, భూస్వాములకు వదిలివేసిన ఫలితంగానే ధరలు చుక్కలంటి పోయాయని కాంగ్రెసు పార్టీ వారి ఎన్నికల నిధికి చందాలు వసూలు చేయటమే దీనికి మూలకారణమని స్పష్టం చేశారు. సంస్థాకాంగ్రెసు, స్వతంత్ర పార్టీల నుండి ఫిరాయించిన అభివృద్ధినిరోధకులంతా తిరిగి కాంగ్రెసులో చేరారని, ఎక్కువభాగం తిరిగి యీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, అందువల్ల చైతన్యవంతులైన ప్రజలు భూస్వామ్య ప్రాబల్యంగల కాంగ్రెసును ఓడించి, కమ్యూనిస్టు అభ్యర్థులను గెల్పించాల్సిన అవసరం ఎంతైనా వుందని విజ్ఞప్తి చేశారు.

తర్వాత జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ డి. పత్తిరెడ్డి, రామన్నపేట తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ వి. సోమయ్య కాంగ్రెసు హయాంలో పెరిగిపోయిన అవినీతి, లంచగొండితనం, నిరుద్యోగం గురించి వివరిస్తూ సమస్యల పరిష్కారానికై పోరాడగల బలమైన ప్రతిపక్షం ఏర్పాటుకు కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

సభానంతరం మడివడిక దళంచే గొల్ల సుద్దులు చెప్పించారు.

ఊరేగింపు

సభకు ముందు డప్పు వాయిద్యాలతో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో "కమ్యూనిస్టుపార్టీకే మీ ఓటు, కామ్రేడ్ నర్సింహకే మీ ఓటు" అంటూ నినాదాలిస్తూ బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు.

శ్రీ నర్సింహ విజయానికై కార్యకర్తల కృషి : సైకిళ్ళతో విస్తృత ప్రచారం

రామన్నపేట నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వి. నర్సింహను గెలిపించాలని కోరుతూ 25 సైకిళ్ళతో కార్యకర్తలు 35 గ్రామాలలో విస్తృత ప్రచారం చేశారు.

ఈనెల 6వ తేదీన వేములకొండ నుండి బయల్దేరిన యీ దళం ఆరూరు, వెలివర్తి, సుంకిశాల గ్రామాలు తిరిగి సాయంత్రానికి రెడ్డిపాక చేరింది. అక్కడ నిరుపేదలైన హరిజనులు ప్రచార దళంలోకి వచ్చి తియ్యని మాటలు చెప్పిన కాంగ్రెసు వల్ల ఎలాంటి ప్రయోజనం కల్గించ లేదని, ఈసారేమైనా కాంగ్రెస్‌కు ఓట్లు వేసేదిలేదని చెప్పి తమ ఆవేదనను వెలిబుచ్చారు. అక్కడ గ్రూపు సమావేశం జరిగింది. సమావేశంలో తాలూకా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ పి. రామలక్ష్మయ్య, శ్రీ వి. సోమాలి ప్రభుత్వ ప్రజావ్యతిరేక చర్యలను వివరించి కమ్యూనిస్టుఅభ్యర్థిని గెలిపించాలని కోరారు.

అక్కడినుండి ప్రచారదళం పైల్వాన్‌పురం చేరిన అనంతరం డప్పు వాయిద్యాలతో ఊరేగింపు జరిగింది. అక్కడ జరిగిన సమావేశంలో శ్రీ వి. సోమయ్య మాట్లాడుతూ పేద ప్రజల ప్రతినిధి అయిన కమ్యూనిస్టు అభ్యర్థిని గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

7 వ తేదీన పైల్వాన్‌పురం నుండి బయలుదేరిన ప్రచారదళం ఎసుల్‌గూడెం, పొద్దుటూరు, లింగరాజుపల్లి, పలిగొండ, నాగారం, దమ్మనగూడెం, భోగారం గ్రామాలు పర్యటించి మధ్యాహ్నానికి బొమ్మదారిపల్లి చేరుకున్నది. అక్కడి ప్రజలు, ముఖ్యంగా మహిళలు పచ్చి స్వాగతం చెప్పి కమ్యూనిస్టు అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ అత్యంతవుత్సాహంతో ఊరేగింపు జరిపారు. అనంతరం వెల్లంల, రామన్నపేట, దుబ్బాక, మునిపంపుల, కక్కిరేణి, ఎన్నారం గ్రామాలు పర్యటించి రాత్రికి ఎల్లెంబాడ్ చేరుకున్నారు. ఫిబ్రవరి 8 న ఎల్లెంబాడ్‌నుండి బయల్దేరి నల్లోని గూడెం, బెండలపాడు, రాయులపురం, ఉప్పుండ, అమ్మదోడ్, ముక్కపల్లి, సూరారం, దత్తప్పగూడెం గ్రామాలలో ప్రచారం చేసి మధ్యాహ్నానికి మునిపల్లి చేరుకున్నారు అక్కడ నుండి బయలుదేరి ఆరెగూడెం మొదలగు గ్రామాలలో ప్రచారం చేసి దళం మోత్కూరు చేరుకున్నది.

కాంగ్రెస్ హయాంలో ఆంధ్రప్రదేశ్-12

గాంధీజీపేరు, ఖద్దరుపేరు చెప్పుకొని కాంగ్రెసు పాలకులు చాలాకాలం ప్రజలను మోసగించగల్గారు. ఖద్దరుటోపీ ఒకనాడు దేశభక్తికి చిహ్నమైతే ఆ తర్వాత మోసానికి, అవినీతికి, అక్రమార్జనకు చిహ్నమైంది.

ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామ పరిశ్రమలబోర్డు 1958 నవంబరులో ఏర్పడటానికి ముందు తెలంగాణాలో హైదరాబాద్ ఖాదీ - గ్రామీణ పరిశ్రమల బోర్డును, ఆంధ్ర ప్రాంతంలోని అఖిలభారత ఖాదీగ్రామోద్యోగసంఘాన్ని దీనిక్రింద విలీనంచేశారు.

ఈ ఆంధ్రప్రదేశ్ ఖాదీ-గ్రామీణ పరిశ్రమల బోర్డుకు, అఖిలభారత ఖాదీ-గ్రామీణ పరిశ్రమల కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన నిధుల వివరాలు ఇవి:

31-3-1970 నాటికి అఖిలభారత ఖాదీ కమిషన్ అప్పుగా 5 కోట్ల 20 లక్షల 7 వేలు, గ్రాంటుగా 1 కోటి 79 లక్షల 26వేలు మొత్తం 7 కోట్ల 52 లక్షల 58 వేలు యిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం రు. 53 లక్షల 15 వేలు గ్రాంటుగా యిచ్చింది, అమ్మకాలపై 8 కోట్లు ఖాదీబోర్డు చేతికి వచ్చింది.

అఖిలభారత ఖాదీ-గ్రామ పరిశ్రమల కమిషన్ యిచ్చిన నిధులలో 1 కోటి 62 లక్షల 71 వేలు వినియోగించలేదుకనుక తిరిగి జమకట్టి వేయబడింది. రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన డబ్బులో 1లక్ష 39 వేలు కూడా అదే కారణంగా తిరిగి ప్రభుత్వానికి యిచ్చివేయబడింది.

పోతే ఖాదీ కమిషన్ యిచ్చిన అప్పు 5 కోట్ల 20 లక్షలు, గ్రాంటు 17 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన గ్రాంటు 52 లక్షలు మొత్తం దాదాపు 6 కోట్ల రూపాయలు ఏమైంది? ఇందులో 1 కోటి 83 లక్షలు 31—3—70 వ తేదీన బోర్డు చెల్లించింది. ఇంకా 91 లక్షల 15 వేలు చెల్లించాలి. కాని చెల్లింతలేదు. మరి ఈ మొత్తం ఏమైంది?

ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు క్రింద వున్న "ఏ" కేటగిరిలోని 429 సొసైటీలు, సంస్థలు, "బి" కేటగిరీక్రింద ఉండే 695 సంఘాలు, సంస్థలు ఈ బాపతు సొమ్ములో అప్పుల క్రింద గ్రాంట్లుక్రింద లక్షలకు లక్షలు "భోజనం" చేసి కూచున్నాయి. పత్తా లేకుండా పోయాయి.

మరో 55 సంస్థలకు ఖాదీబోర్డు 28 లక్షల, 60 వేలు అప్పులిచ్చింది 31.3.70 నాటికి ఈ 55 సంస్థలు 19 లక్షల 60 వేలు బకాయి నడ్డాయి, ఈ 55 సంస్థలలో 22 సంస్థలు దిబ్లిగవ్వ తిరిగి చెల్లించలేదు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ విచారణలో వైటపడిన విషయం ఏమంటే ఖాదీబోర్డు వివిధ సంస్థలకు - ఎటువంటి హామీ లేకుండా లక్షలకు లక్షలు అప్పు యిచ్చింది. తిరిగి చెల్లించుతాయా లేదా అని కూడా చూడకుండా యింత పెద్ద పెద్ద మొత్తాలు యివ్వడం జరిగింది. పైగా యీ యిచ్చిన డబ్బుకి జమా ఖర్చులు లెఖ తేలలేదు.

ఈ లక్షలాది డబ్బును తిరిగి రాబట్టుకోటానికి ఖాదీబోర్డు చేసింది ఏమీలేదు. చేసేది ఏమిటి? ఇందులో ఎక్కువభాగం బోగస్‌సంస్థలు - లాలూచీసంస్థలు.

దాదాపు రెండు మూడు కోట్ల రూపాయలు ఏ యే పేర్లతోనైతేనేమి ఖద్దరు పేరుచెప్పి - ఖద్దరు వేషధారులు - వారి ఆశ్రితులు గుటకాయస్వాహా చేశారు.

(1970-71 పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ నివేదిక ఆధారంగా)

లేఖలు

3 నెలలుగా జీతాలు లేని కడప జిల్లా గ్రంథాలయోద్యోగులు

మహాశయా!

కడప జిల్లాలో గ్రంథాలయోద్యోగులకు నాలుగు మాసాలుగా జీతాలు యివ్వలేదు. పంచాయితీలు, మున్సిపాలిటీలు జమకట్టాల్సిన మొత్తాలు అన్నీ జమకట్టినా ఒక్క నెల జీతాలకు సరిపడదు. జిల్లా గ్రంథాలయ సంస్థకు జమకట్టబడిన లైబ్రరీ సెస్సుకు సమానమైన మాచింగ్‌గ్రాంటు 1972 సెప్టెంబరు [illegible] ప్రభుత్వంయిచ్చేటట్లు కల్పించటం లేదు. ప్రతిసంవత్సరం యిచ్చే స్పెషల్ గ్రాంటులనుకూడా ఈ సంవత్సరం కడప జిల్లా గ్రంథాలయ సంస్థకు మంజూరు చేయలేదు. ఆ కారణంగా మూడు నెలలుగా జీతాలురాక కడపజిల్లా గ్రంథాలయోద్యోగులు సతమతమౌతున్నారు.

జనవరి 1 వ తేదీన ముఖ్యమంత్రికి, గ్రంథాలయాల మంత్రికి, గ్రంథాలయాల డైరెక్టరుకు వెంటనే స్పెషల్ గ్రాంటులను విడుదల చేయాలని కోరుతూ టెలిగ్రాంలు కూడా పంపటం జరిగింది. కాని యింత వరకు ఎలాంటిచర్యా గైకొన్న సూచనలు లేవు. తిరిగి ఈ నెల 5 వ తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ కార్యదర్శికి, గ్రంథాలయాల మంత్రికి టెలిగ్రాంలు పంపటం జరిగింది.

కనుక ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని, వెంటనే స్పెషల్ గ్రాంటులను కడప జిల్లా గ్రంథాలయ సంస్థకు రు. 50,000 మంజూరు చేయాలని కోరుతున్నాను.

ఇట్లు

వి. రమాపతిరాజు కార్యదర్శి
కడపజిల్లా గ్రంథాలయోద్యోగుల సంఘం.

ఒరిస్సా రాష్ట్ర విద్యార్థి మహాసభకు సన్నాహాలు

భువనేశ్వర్, ఫిబ్రవరి 14

ఒరిస్సాలో విద్యార్థి ఫెడరేషన్ పెద్ద ఎత్తున విద్యార్థిసంఘ పునర్నిర్మాణం ప్రారంభించింది.

రాజధానిలో జనవరి 6వ తేదీన జరిగిన మూడు పార్టీల ప్రదర్శనలో విద్యార్థి ఫెడరేషన్ పతాకమునుపట్టుకొని విద్యార్థులు నిర్మాణయుతంగా పాల్గొన్నారు. మార్క్సిస్టు పార్టీ, జనసంఘ్‌కు చెందిన విద్యార్థులు, పాలకపార్టీ ఉత్కళకాంగ్రెస్, స్వతంత్ర పార్టీ దీనికి వ్యతిరేకంగా పని చేసినప్పటికీ, విద్యార్థులపై ఒత్తిడి సాగించినప్పటికీ ఈ ప్రదర్శన జయప్రదమైంది.

ఫిబ్రవరి 19 న రాష్ట్ర ఫెడరేషన్ 28 వ వార్షిక మహాసభ జరగబోతోంది. ఈ మహాసభ గంజాం జిల్లాలోని బరంపురంలో జరుగుతుంది.

ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడింది. శ్రీయుతులు డి కె. పండా ఎం పి.) ప్రకాశ్ [illegible] ఆహ్వాన సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. వివిధ జిల్లాలలో విద్యార్థి ఫెడరేషన్ నిర్మాణం కొనసాగిస్తూ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శులలో ఒకరైన శ్రీ భగవాన్‌సాహూ అనేకజిల్లాలు పర్యటించారు.

రాష్ట్ర సభకు ముందు సంబల్‌పూర్ జిల్లా విద్యార్థి ఫెడరేషన్ మహాసభ సావోర్‌లో జరుగుతుంది, సంబల్‌పూర్ జిల్లా మహాసభ బార్‌గఢ్‌లోను కటక్ మహాసభ కటక్‌లోను జరుగుతాయి. మిగిలిన జిల్లాలు సదస్సులను నిర్వహిస్తాయి. ఆ సదస్సుల్లో రాష్ట్ర మహాసభకు పంపవలసిన ప్రతినిధులను ఎన్నుకుంటారు.

శ్రీ ఎస్. ఎ డాంగే, ఈ మహాసభలో పాల్గొంటారు. బంగ్లాదేశ్ నుండి ఒక ప్రతినిధి వర్గం రానున్నది. అఖిలభారత విద్యార్థి యువజన నాయకులనేకమంది మహాసభలో పాల్గొంటారు.

రాష్ట్రంలో అనేక చోట్ల విద్యార్థి ఫెడరేషన్ నాయకత్వంక్రింద ఫిబ్రవరి 4 న "బంగ్లాదేశ్ విముక్తి దినం" జరిగింది.

కటక్‌లో ఇటీవల జరిగిన ఒకసమావేశంలో నీగ్రో మహిళా నాయకురాలు, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వ్యక్తి ఏంజిలా డేవిస్‌ను వెంటనే విడుదల చేయాలని అమెరికా ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ ఒక తీర్మానం ఆమోదించబడింది. ఈసమావేశానికి ప్రముఖ విద్యార్థి నాయకుడు శ్రీ రఘునాథ మహాపాత్రో అధ్యక్షత వహించారు. శ్రీయుతులు విజయ్ కుమార్ పరిహారి, అజయ్, శశిపతి, జగన్నాథ్‌దాస్, సమీంద్ర పాత్రో, వినయమోహన పాత్రా, మహిళా ఫెడరేషన్‌కు చెందిన కుమారి శైల దాహో, అభ్యుదయ విద్యార్థియూనియన్‌కు చెందిన శ్రీ మాధవానంద మహంతి మీటింగులో మాట్లాడినవారిలో ఉన్నారు.

ఎలక్షను, ఎండవానల జోళ్ళకు
పాపులర్ షూమార్టుకు
దయచేయండి

వేలం నోటీసు

పెద్దాపురం మున్సిపాలిటీ

1972-73 సంగనకు పెద్దాపురం మున్సిపాలిటీ తాలూకు మార్కెట్టు, మేకలు, గొర్రెల కబేళా వగైరాలలో ఫీజు వసూలు చేసుకొను హక్కు తే. 19-2-72 తేదీ శనివారం ఉదయం 10 గంటలకు కమీషనరుగారిచేగాని, వారి అధికారము పొందిన ఉద్యోగిచేగాని మున్సిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలము వేయబడును. సదరు వేలములు తే. 14-2-72 తేదీ తూర్పు గోదావరిజిల్లా అసాధారణ గజెటులో ప్రచురించబడిన షరతులకు లోబడి జరుగును.

(సం) యల్. వెంకటేశ్వరరావు.
కమీషనరు.
పెద్దాపురం మున్సిపాలిటీ
పెద్దాపురం.

పేదలనోరుకొట్టి పెద్దవాళ్ళని జోకొట్టే కాంగ్రెస్ విధానాలు

ఉరవకొండలో శ్రీ రాజశేఖర రెడ్డి విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

ఉరవకొండ, ఫిబ్రవరి 14

పేదరికాన్ని పోగొట్టాలనీ, సోషలిజాన్ని స్థాపించాలనీ శ్రీమతి ఇందిరాగాంధీ దేశప్రజలకు చెప్పిన మాటలన్నీ వట్టి మాటలుగానే వుండిపోయాయనీ, ఆచరణలో కోటీశ్వరులకూ, ధనిక వర్గాలకూ అనుకూలంగా ఆ ప్రభుత్వ చర్యలున్నాయనీ అందువల్ల ప్రభుత్వంచేత వాగ్దానపాలన కావించటానికి ప్రభుత్వ యంత్రాంగంలో నఖశిఖ పర్యంతం పేరుకుపోయిన అవినీతి, లంచగొండి తనాలను అరికట్టటానికి శాసనసభలో బలమైన ప్రతిపక్షం ఆవశ్యకతను ఈ ఎన్నికలలో ఆంధ్ర ప్రజలు గుర్తించాలని, భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు మొన్న ఉరవకొండ బహిరంగసభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

అనంతపురంజిల్లా, ఉరవకొండ నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రచార ప్రారంభోత్సవ సందర్భంగా మొన్న ఇక్కడ జరిగిన బహిరంగసభకు రెండువేల మందికిపైగా హాజరైనారు. సభకు నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

కమ్యూనిస్టు అభ్యర్థికి విజయాన్ని చేకూర్చమని ప్రజలను కోరుతూ సభకు ముందు సుమారు నాలుగు వందల మంది వలంటీర్లతో ఊరేగింపు జరిగింది.

విద్యార్థి దశనుండి నేటివరకు శ్రీ నారాయణరెడ్డిగారు పార్టీనడిపిన అనేకపోరాటాల ద్వారా ఏ విధంగా ప్రజాసేవ చేసిందీ వివరిస్తూ ప్రారంభంలో, తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ టి. రంగన్న మాట్లాడారు.

ఇందిరాగాంధీ ప్రభుత్వం నడక ఏవిధంగా సోషలిజానికి వ్యతిరేకంగా వుందో వివరిస్తూ ఆయన ఇలా అన్నారు:

"బ్యాంకుల జాతీయమైన తర్వాత కూడా మామూలు ధోరణిలోనే ధనాఢ్య వర్గాలకు మాత్రమే అప్పులిచ్చే విధానం కొనసాగుతూ వుంది.

వ్యవసాయాభివృద్ధికన్నా సట్టా వ్యాపారానికి, సరుకులు పెద్ద ఎత్తున నిలవచేసే బ్లాక్ మార్కెట్టు దార్లకు దండిగా అప్పులిస్తున్నారు. వ్యవసాయాభివృద్ధి అన్నా 80-100 ఎకరాలున్న రైతులకే అప్పులు. 2-3 ఎకరాల సామాన్య రైతులకు-బడుగులకు తగినంత హామీ లేదన్న సాకుతో అప్పులివ్వటంలేదు. చేతివృత్తులవారికి అప్పులిస్తారనే ప్రచారమే గాని అంతకు మించి లేదు.

భూ సంస్కరణలు జరగలేదు. పేదలెవ్వరికీ భూస్వాముల మిగులు భూములు పంచబడలేదు. గత సంవత్సరం ఎన్నికలు ముగిసీ ముగియగానే ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగి అవే నేడు స్థిరపడినాయి. పేద మధ్యతరగతుల ప్రజలు ఈ అధికధరలకు తట్టుకోలేక అల్లాడిపోతున్నారు. రానురాను నిరుద్యోగం హెచ్చుతూంది.

చదువుకొన్న నిరుద్యోగులు బాగా పెరిగినారు. ఇలాంటి పరిస్థితిలో పార్లమెంటు ఎన్నికలు ముగిసిన పక్షం రోజుల్లోనే గోవా దగ్గర ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించటానికి బిర్లాగారికి, మిత్రాపోలో మరొక ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించటానికి టాటాగారికి పర్మిట్లు లైసెన్సు ఇచ్చారు. ఈ రెండు కుటుంబాల వారికీ చెరొక 600.700 కోట్ల రూపాయల ఆస్తులున్నా యిప్పుడు మరొక 50 కోట్ల రూపాయల ఫ్యాక్టరీల స్థాపనకు లైసెన్సులిచ్చారు. ఈ పెట్టుబడులలో 100కి 90 వంతులు బ్యాంకుల ద్వారా, షేర్ల ద్వారా, ఆర్థికసంస్థల ద్వారా వచ్చేదని అందరికీ తెలుసు.

మొన్న శ్రీమతి ఇందిరాగాంధీ హైదరాబాదులో ఉపన్యసిస్తూ తానుకొన్న పనులు చేయలేకపోవటానికి అడ్డు ఇబ్బంది వచ్చినాయని చెప్పుకుపోయారు. పేదలకు భూములు పంచటానికి, ఉత్పత్తి సాధనాలను జాతీయం చేయటానికి, తిండిగింజల ధరలను తగ్గించటానికి, నిరుద్యోగం పోగొట్టటానికి బంగ్లాదేశ్ సమస్య ఏవిధంగా అడ్డు? పైగా ఆ పేరు మీద ప్రజలపై మరిన్ని పన్నులు వేశారు. కాని అధికారులు నిర్ణయించిన మేరకైనా ఆదాయం పన్ను కట్టని కోటీశ్వరులనుండి, ఆ రావలసిన 500,600 కోట్ల రూపాయలను వసూలు చేయాలని ఆమెకు తోచలేదు. అందువల్ల ఈలాంటి సోషలిజంలో ఎంత నిజం వుందో తెలుస్తుంది.

దేశప్రజలందరి త్యాగంతో సిద్ధించిన యుద్ధ విజయాన్ని ఒక్క ఇందిర విజయంగానే చిత్రించటాన్ని ఆయన విశేషంగా ఖండించారు.

తర్వాత ఆయన, నూక అనే పేరుతో ఆంధ్రనుండి కేరళకు బస్తా 18 రూ. లకు "కాంగ్రెసు ఎన్నికల నిధి" అనే లంచం పుచ్చుకొని ఏ విధంగా లక్షలాది బస్తాలను ఎగుమతి చేసి, మంత్రులు కోట్లు గడించిందీ, తెలిపారు. ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించుటకు రవాణా ఖర్చులకు ప్రభుత్వం యిచ్చే సౌకర్యాన్ని వినియోగించుకొని, సుదూరమైన ఓఖా రేవునుండి మద్రాసు ప్రాంతాలకు ఎరువులు పంపినట్లు లెక్కల్లో వ్రాసి ఈ విధంగా కొందరు మంత్రులు, అధికారులు లక్షలకొలది అక్రమంగా ఆర్జించింది వివరించారు. శాసనసభలో ఒక కమ్యూనిస్టు సభ్యుడు పబ్లిక్ అకౌంట్సు కమిటీలో సభ్యుడైన కారణంగా ఈ 'ఎరువుల కుంభకోణం' ఏ విధంగా బయటపడిందీ వివరించారు. శాసనసభలో బలమైన ప్రతిపక్షం వుంటే ప్రభుత్వ యంత్రాంగంలోని ఇలాంటి అన్యాయాలను బయటకులాగే వీలుందన్నారు. ఇండిపెండెంట్లు అనబడే వారంతా గెలిచిన తర్వాత ఏవిధంగా కాంగ్రెసులో దూకటానికి తంటాలు పడతారో తెలిపారు. అందువల్ల రాజకీయంగా, నిర్మాణాత్మకంగా బలమైన ప్రతిపక్షం వుండాలనీ, ఇందుకై ప్రజలు కమ్యూనిస్టు అభ్యర్థులందరినీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

అనంతపురం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. సదాశివన్‌గారు మాట్లాడుతూ, జీవనభృతి ఋణాలలో అందాల్సింది అంతా ఎలా కబ్బయి చివరకు అదొక బొమ్మగా ఎలా తయారైందో వివరించారు. పేదలకు భూముల పంపకం అటుండగనిచ్చి, పట్టణాలలో పేదల ఇండ్ల స్థలాల సమస్యకూడా ఎలా కర్కశంగా తయారైందో తెలిపారు.

రాజశేఖర్ విమర్శ

(1 వ పేజీ తరువాయి)

శ్రీ రాజశేఖరరెడ్డి యిలా అన్నారు:

ప్రజలకుమేలు చేకూర్చేందుకు రాష్ట్రాలలో సుస్థిర ప్రభుత్వాలను ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించవలసిందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కోరుతున్నారు. కేంద్రంలో ఒక సంవత్సరం క్రితం పెద్ద మెజారిటీతో సుస్థిర ప్రభుత్వం ఏర్పడింది.

అయితే యీ సంవత్సర కాలంలో పేద ప్రజలకు మేలు చేయటం బదులుగా బిర్లా, టాటాలకు లైసెన్సులిచ్చింది.

ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గత 20 సంవత్సరాలుగా పెద్ద మెజారిటీ ఉన్నది. ఈ సుస్థిరతను పేదప్రజల జీవితాలను మరింత దుర్భరం చేసేందుకే వినియోగించింది. భూస్వామ్య ధనిక వర్గాల ప్రయోజనాలను కాపాడుతున్నది. బస్తాకు రు. 4లు చొప్పున ఎన్నికల నిధికై దాదాపు రు. 4 కోట్లను సేకరించి, బియ్యాన్ని రహస్యంగా ఎగుమతి చేయటానికి మిల్లర్లకు అనుమతి యిచ్చింది. అన్నపూర్ణ అని పిలవబడే ఆంధ్రప్రదేశ్‌లో కరువు ఏర్పడింది.

ఈ కాంగ్రెసు రోడ్డురోలర్ మెజారిటీలో ఎరువుల కుంభకోణం, రాపర్ కుంభకోణం లాంటి కుంభకోణాలు జరిగాయి. కాంగ్రెసు [illegible], దానికి కళ్ళెం వేసేందుకు బలమైన ప్రతిపక్షం అవసరం.

శాసనసభలో నిజమైన ప్రతిపక్షంగా వ్యవహరించిన కమ్యూనిస్టుపార్టీని గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

దేవసుందరరావు

[illegible] నియోజకవర్గం నుండి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ కామమూరి దేవసుందరరావు ప్రసంగిస్తూ దివి తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన ఉద్యమాలను వివరించారు. పేద ప్రజలకు అండగా కమ్యూనిస్టుపార్టీ ఎలా నిలిచిందో తెలిపారు. మార్క్సిస్టు పార్టీ తన కార్యకర్తలకుకూడ రక్షణ కల్పించనప్పుడు కమ్యూనిస్టుపార్టీ వారిని ఎలా ఆదుకున్నదో వెల్లడించారు. లంకల ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ ఎలాంటి పోరాటం నడిపించిందీ, అదే సమయంలో మార్క్సిస్టు పార్టీ ఏమీపట్టనట్లుగా వ్యవహరించిందీ వివరించారు.

దివి తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ అయ్యంకి రామయ్య ప్రసంగిస్తూ వ్యవసాయ కార్మికులకు పేదరైతాంగానికి అండగా నిలిచిన శ్రీ దేవసుందరరావును గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

బెంగాల్ రంగం

(1 వ పేజీ తరువాయి)

హయాంలో ప్రజలందరకూ ఒక రకమైన భద్రతా భావం కలిగింది.

ఈ అనుభవం కారణంగా, ఈసారి పశ్చిమ బెంగాల్ ప్రజలు, ప్రగతిశీల ప్రజాతంత్ర సంఘటనకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని కలిగిస్తారని భావించటం అసహజమేమీ కాదు.

కార్యక్రమం

కాగా, ఆ సంఘటన ప్రగతిశీలమైన, సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రజలకు హామీ యిస్తూ ఇటీవల 18 అంశాల కార్యక్రమాన్ని ప్రకటించింది.

సమాజంలో మౌలికమైన సంస్కరణలు ప్రవేశ పెట్టాలంటే నిరంకుశాధికారాలతో కూడుకున్న ప్రస్తుత యంత్రాంగాన్ని సమూలంగా మార్పు చేయవలసి వుంటుందని, అయితే అలా యంత్రాంగాన్ని మార్పు చేసేంతవరకూ సామాజిక పరివర్తన జరగదని, శాంతియుత ప్రజావ్యూహాలు, ప్రజాభిప్రాయ సేకరణ వగైరాల నిర్వహించి సామాజిక పరివర్తన కర్తవ్య నిర్వహణలో ప్రజలు పాల్గొనేట్లుగా చేయవలసిన ఆవశ్యకతను 18 అంశాల కార్యక్రమం నొక్కి చెప్పింది.

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజా భాగస్వామ్యం పాల్గొనేలా చేసేందుకు వివిధ స్థాయిలలో పాలనను బిగించేందుకు ప్రజా కమిటీలను ఏర్పాటు చేయాలి అన్నది కూడా అభిప్రాయం వ్యక్తం చేసింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులను ప్రజా కమిటీలలో చేర్చుకుంటాము.

పశ్చిమబెంగాల్ ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను పరిష్కరించవలసిన ఆవశ్యకతను నొక్కి చెపుతూనే, "పశ్చిమబెంగాల్‌కు రావలసిన న్యాయమైన వాటాను" కేంద్రం ఇవ్వాలని, అలాగే రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమాల నిర్వహణకు కేంద్రం ఉదారంగా ఆర్థికసాయం అందచేయవలెనని వున్నది 18 అంశాల కార్యక్రమం తెలిపింది.

అలాగే రాష్ట్ర ప్రణాళికా బోర్డును, రాష్ట్ర ఎడ్యుకేషన్ గ్రాంట్సు కమిషన్, ఎడ్యుకేషన్ బోర్డును ఏర్పాటు చేయాలని కూడా ఆ కార్యక్రమం ప్రతిపాదించింది.

పై బోర్డులలో ట్రేడ్ యూనియన్ నాయకులను, విద్యావేత్తలను చేర్చుకుంటాము.

వామపక్ష ప్రజాతంత్ర శక్తులను సుసంఘటితం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇస్తూ మితవాద అభివృద్ధి నిరోధక శక్తులను, అతివాద దుందుడుకు శక్తులను ఓడించవలసిందిగా 18 అంశాల కార్యక్రమం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

రాజశేఖర్ కార్యక్రమం

విజయవాడ, ఫిబ్రవరి 15

రాష్ట్ర కమ్యూనిస్టునాయకులు శ్రీ రాజశేఖర్ కార్యక్రమం యీ క్రింది విధంగా వుంటుంది.

17 ఫిబ్రవరి దోర్నాల, 18 పొదిలి, 19 తోట్లవల్లూరు, 20 పెనుగొండ, 21 వీరపట్టం, 24 అదిలాబాద్, 25 బోథ్ 26 ఉట్నూరు, 27 ఆసిఫాబాద్, 29 వర్ధన్నపేట.

మార్చి 1 పర్కాల, 2 మహబూబాబాద్, 3 ములుగు

అప్సర

(1 వ పేజీ తరువాయి)

లకు పూలమాలలువేసి నూతన వస్త్రాలతో సత్కరించారు.

థియేటర్ మేనేజర్ శ్రీ అల్లూరి రామమోహనరావు, మేనేజింగ్ పార్టనర్ శ్రీ వెంకటేశ్వరరావు థియేటరు నిర్మాణంలో పనిచేసినవారికి నగదు పారితోషికం ఇచ్చి సత్కరించారు.

థియేటర్‌ను ప్రారంభిస్తూ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఇలా అన్నారు.

"ఆంధ్రదేశంలో థియేటర్ల సంఖ్య పెరుగుతున్నది. చిత్రాల సంఖ్య కూడా పెరుగుతూనే వుంది. విజయవాడలాంటి పట్టణాలలో ఇంకా థియేటర్లు అవసరం వుంది. ఇతర ప్రాంతాల నుండి పట్టణానికి వచ్చిపోయే ప్రజలు ఎక్కువగా వుండటంవలన, చిత్రాలు ఎక్కువ రోజులు ప్రదర్శించే అవకాశం ఏర్పడింది అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు. "రాజకీయాలలో, శాసనసభలో, చివరకు సినిమా రంగంలో కూడా గట్టి ప్రతిపక్షం, పోటీ వున్నప్పుడే మంచి జరుగుతుందని, మంచి చిత్రాలు కూడా రావడం జరుగుతుంది. ఈ దృష్ట్యా కొత్త థియేటర్లు నిర్మించితే, అవి వున్న పాత థియేటర్ల వారు బాధపడ నవసరంలేదు అన్నారు.

కొంతమంది సినిమావాళ్ళను ఆడేవనిగా విమర్శించుకుంటారు. ఈ రోజు సినిమాల వల్లనే [illegible] ఆదాయం మున్సిపాలిటీలకు అందుతున్నది. లేకపోతే మున్సిపాలిటీలు నడుస్తాయా అని ప్రశ్నించారు.

సినిమాలోకి కొత్తవాళ్ళు వస్తుంటే కొంతమందికి గుండెల్లో రాయిపడినట్లు భావిస్తుంటారు. పరిణామక్రమంలో ఇది తప్పదు. కొత్తదనం రావడం, రావాలని కోరడము సహజమైన మార్గమవుతుంది అన్నారు.

అప్సర థియేటరు పేరుకు తగినట్లుగా నిర్వాహకులు మంచి చిత్రాలు ప్రదర్శించాలనే ఆకాంక్ష వెలిబుచ్చారు.

సభలు-సమావేశాలు

తిరువూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 19వ తేదీ పగలు 12 గంటలకు కొండూరు రహదారి బంగళాలో జరుగును. సమావేశానికి రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాసరి నాగభూషణరావు, మైలవరం కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎర్నేని కోటయ్యగార్లు హాజరవుతారు.

లండన్‌లో వేలాది బొగ్గుగని కార్మికుల ప్రదర్శన

ఆరవ వారం సమ్మె కొనసాగింపు

లండన్, ఫిబ్రవరి 15

తమ న్యాయమైన హక్కులకై సమ్మె జరుపుతున్న బొగ్గు గని కార్మికులు వేలాదిమంది "హీత్"ను తొలగించాలని నినాదాలు చేస్తూ లండన్‌లో పార్లమెంటు వద్ద నేడు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు మైళ్ళపొడుగున ఊరేగింపు సాగింది

9 వేలమందికి పైగా పోలీసులను హీత్ ప్రభుత్వం సమీకరించి ప్రదర్శనను అణచివేయాలని ప్రయత్నించింది. గని కార్మికులు జయప్రదంగా ఊరేగింపును నిర్వహించారు. కామన్స్ సభ వెలుపల ఆగ్రహపూరితమైన ఘటనలు చిన్నపాటి ఘర్షణలు జరిగాయి. లండన్‌లో పోలీసులకు సెలవులు కూడా రద్దుచేసి హీత్ ప్రభుత్వం అందర్నీ మోహరించింది.

పార్లమెంట్ భవనంలోనికి ప్రవేశించడానికి కార్మికులు ప్రయత్నించారు. 200 మందిని మాత్రం ముందు లోపలికి వెళ్ళనిచ్చారు.

కామన్స్ సభ లోపల ప్రతిపక్ష లేబర్ నాయకుడు డెనిస్ స్కిన్నర్ ఆందోళన, బయట కార్మికుల ఆందోళన ఫలితంగా 500 మంది కార్మిక ప్రతినిధులను లోపలికి వెళ్ళనిచ్చారు. మిగిలిన వారిని అడ్డగించారు. బయట కార్మికులు మమ్మల్ని ఇక్కడ నుండి తొలగించకండి అని పాటలు పాడుతూ ప్రశాంతంగా అక్కడే వుండిపోయారు.

ఈ ప్రదర్శనకు ముందు దాదాపు 5 కిలోమీటర్ల పొడుగున ఉన్న కార్మికుల ఊరేగింపు లండన్ వీధులగుండా నినాదాలతో సాగింది.

హీత్ రాజీ ప్రయత్నాలు విఫలం

బొగ్గుగని కార్మికులను ఎలాగైనా సమ్మె మాన్పించాలని హీత్ చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి.

90 లక్షలమంది కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న టి. యు. సి. అధ్యక్షుడు విక్టర్ ఫెదర్‌తో హీత్ చర్చలు జరిపారు.

విద్యుత్ కేంద్రాలవద్ద పికెటింగ్‌ను మాన్పించాల్సిందిగా టి.యు.సి. అధ్యక్షుణ్ణి హీత్ కోరారు. కొత్తగా ఇంధనం సరఫరా రాదు గనక విద్యుత్ కేంద్రాలు ఆగి పోయినట్లయితే మొత్తం లే ఆఫ్‌లు ప్రకటించాల్సి వస్తుందని తెలుస్తున్నది.

బొగ్గుగని కార్మికుల సమ్మె ఆరవ వారం కొనసాగుతున్నది. ప్రభుత్వంగనక ముందుగానే జోక్యం కల్పించుకొని ఉన్నట్లయితే సమ్మె ఉపసంహరించబడేదని, విద్యుత్ సరఫరాలో ఈ సంక్షోభం ఏర్పడి ఉండేది కాదని అనేకులు విమర్శిస్తున్నారు.

హీత్ మొండివైఖరి

లండన్, ఫిబ్రవరి 15

బ్రిటన్ పరిశ్రమలలో విద్యుత్ వినియోగంపై ప్రభుత్వం ఆంక్షలు విధించటం వల్ల నేడు మొత్తం 15 లక్షల మంది కార్మికులు లే ఆఫ్‌కు గురి అయ్యారు.

ఇలా ఉండగా బొగ్గుగని కార్మికులకు సంఘీభావంగా ఇతర పరిశ్రమల కార్మిక సమ్మెలు వెలువడి బ్రిటన్ కన్సర్వేటివ్ ప్రభుత్వాన్ని బెదిరిస్తోంది. విద్యుత్ కేంద్రానికి ఇంధనం పంపేందుకు రైల్వే యూనియన్ కార్మికులు నేడు నిరాకరించారు. ఫలితంగా ఇండస్ట్రియల్ యార్క్‌షైర్‌లోని వద్ద కిర్క్‌స్టాల్ విద్యుత్ కేంద్రం, బ్రిటన్‌లోని పెద్దవిద్యుత్ కేంద్రాలలో ఒకటి మూతపడింది. బ్రిటన్‌లో లే ఆఫ్‌కు గురిఅయిన కార్మికుల సంఖ్య 8 లక్షలు ఉంటుందని ప్రభుత్వాధికారులు అంచనా వేశారు.

ఇలా ఉండగా ఈ విద్యుత్ సంక్షోభ సమస్య సడలించవలసిందిగా ప్రధాని హీత్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

దీనికి బదులుగా "ఈ యుద్ధంలో మేము విజయం సాధించిన తర్వాతనే" అని 2 లక్షల 80 వేల మంది బొగ్గుగని కార్మికుల నాయకుడు జో గార్మ్లీ వ్యాఖ్యానించారు.

కార్మిక యూనియన్ ప్రతినిధులను ప్రధాని మి. ఎడ్వర్డ్ హీత్ నేడు చర్చలకు ఆహ్వానించారు.



భారత ప్రభుత్వము

ఆటామిక్ ఎనర్జీశాఖ మద్రాసు ఆటామిక్ పవర్ ప్రాజెక్ట్,

ప్రకటన నెం. 2/72

వర్క్ ఛార్జిడ్ ఎస్టాబ్లిష్‌మెంటులో ఈ క్రింది పోస్టులకు నిర్ణీత ఫారములో దరఖాస్తులు 15.3.1972 వరకు కోరబడుచున్నవి.

శ్రేణి మరియు గ్రేడు

1. ఫోర్‌మెన్ (రిగ్గింగ్) (రు 325-20-425-25-575)
2. అసిస్టెంట్ ఫోర్‌మెన్ (రిగ్గింగ్) (రు. 260-15-475)
3. చార్జిహాండ్ (రిగ్గింగ్) (రు 210-10-290-15-320-ఇబి-15-425)

అర్హతలు: 8వ తరగతి లేక పైన. ఉద్యోగానికి సంబంధించిన రికార్డులను నిర్వహించేటందుకు తగుమాత్రం చదువు (2) సూపర్‌వైజర్ బాధ్యతలను స్వీకరించటానికి తగు యోగ్యతాదేవిధంగా పరికరాలకు సంబంధించిన పూర్తి వివరాలు అలాగే వ్రాతపూర్వకంగా ఆదేశాలు ఆయా రంగాలలో మంచి అనుభవం వుంటే విద్యార్హతలు సడలించటం జరుగుతుంది

అనుభవము: (1) ఫోర్‌మెన్ గ్రూపు లీడరుగా 12 సంవత్సరాల అనుభవంతో పాటు మొత్తం 24 సంవత్సరాలకుపైగా అనుభవం.

(2) అసిస్టెంటు ఫోర్‌మెన్ గ్రూపు లీడర్‌గా 8 సంవత్సరాల అనుభవంతో పాటు మొత్తం 20 సంవత్సరాలకు పైగా అనుభవం.

3) ఛార్జిహాండ్ గ్రూపు లీడర్‌గా 4 సంవత్సరాల అనుభవంతోపాటు మొత్తం 16 సంవత్సరాలకుపైగా అనుభవం.

వయోపరిమితి: 40 సంవత్సరాలకు మించి వుండరాదు మంచి శరీరదారుఢ్యం, కష్టించి పని చేయటానికి తగి వుండవలెను.

అనుభవరంగం: (ఎ) 10 టన్నులు అంతకుమించిన బరువుల బాయిలర్లు, ప్రెషర్ వెస్సెల్స్, హీట్ ఎక్స్ఛేంజర్స్, రియాక్టర్ వెస్సెల్స్, ట్రాన్స్‌ఫార్మర్స్, టర్బో జనరేటర్స్, పంప్స్ కంప్రెసర్స్, అటువంటి పరికరాలు న్యూక్లియర్ లేక థర్మల్ పవర్ ప్లాంటు, రిఫైనరీ, హెవీఇంజనీరింగ్ ప్లాంట్సు, ఫెర్టిలైజర్స్, కెమికల్స్ ప్లాంట్ల వంటి ఓవర్ డైమెన్షన్ హెవీ యంత్రాల నిర్మాణం, రిగ్గింగ్ ట్రాన్స్‌పోర్టేషన్, హాండ్లింగ్.

(బి) భారీ యంత్రాల పొజిషనింగ్, రిగ్గింగ్‌లలో మంచి నైపుణ్యం, చెయిన్ బ్లాక్స్, వైర్‌రోప్ స్లింగ్స్, జాక్స్ టెక్నిక్‌లతో సహా అన్నిరకాల రిగ్గింగ్ టూల్స్‌ను గురించి బాగా తెలిసి వుండాలి

(సి) హెవీ మొబైల్ క్రేన్‌లను ఉపయోగించగలిగి వుండాలి.

పే అండ్ అలవెన్సులు కేంద్రప్రభుత్వ నిబంధనల ప్రకారం వుంటాయి

ఇంటర్వ్యూకు పిలవబడిన అభ్యర్థులు దగ్గరి తోవను నగదు రసీదు దాఖలు చేసిన ఫోర్‌మెన్ పోస్టుకు రెండవ తరగతి రానుపోను ఛార్జి, ఇతర పోస్టులకు మూడవ తరగతి రానుపోను ఛార్జి ఇవ్వబడుతుంది

దరఖాస్తులతో క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు (తిరిగి ఇవ్వబడదు) ఫోర్‌మెన్ కైతే రు. 5/- (షెడ్యూలు కులముల/షెడ్యూలు జాతులకైతే రు. 1.25) మరియు ఇతర కేటగిరీలకైతే రు. 2/- (షెడ్యూలు కులముల/షెడ్యూలు జాతులకైతే రు. 0.50) అకౌంట్సు ఆఫీసర్, మద్రాసు ఆటామిక్ పవర్ ప్రాజెక్ట్ వారిపేర తీసి పంపాలి.

దరఖాస్తు ఫారములు ఇతర వివరాలు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మద్రాసు ఆటామిక్ పవర్ ప్రాజెక్ట్, కల్పక్కం పోస్టు, చెంగల్పట్ జిల్లా తమిళనాడు వారినుండి పొందవచ్చును. ఫారముల కొరకు పంపు పోస్టు అభ్యర్థనలకు స్వంత చిరునామా కలిగిన కవరు (23 సెం. మీ × 10 సెం. మీ.) స్టాంపులు అంటించి (35 పైసలు మరియు 5 పైసలు అదనపు స్టాంపులు) కవరుపై ప్రకటన నెంబరు పోస్టుపేరు వ్రాసి పంపాలి.

ఫారముల కొరకు అభ్యర్థనలు పోస్టు ద్వారా మాత్రమే పంపాలి

ఒక్కొక్క పోస్టుకు విడివిడి దరఖాస్తులు పంపాలి davp 645 (264) 71


అడ్డమైన గడ్డితిని-రేపు నీకు జబ్బుచేస్తే...?
అయితే వీరు తినేది గడ్డా? పాపప్పు!
డబ్బుకోసం గడ్డితినేవాళ్ళకి బుద్ధి ఎలా వచ్చింది?
బుల్లెమ్మ బుల్లోడు
SUVARNA
Geetha

తప్పక చూడండి!
కె.ఎస్.ఆర్. పిక్చర్స్
సెక్స్ బాంబ్ జ్యోతిలక్ష్మి స్టంట్ క్వీన్‌గా నటించిన సాహస భరిత చిత్రం!
దర్శకనిర్మాత: కె.యస్. రెడ్డి
శ్రీలక్ష్మీనారాయణా రిలీజ్
Geetha VIJAYA


7 వ వారం
మొనగాడొస్తున్నాడు జాగ్రత్త
ఈస్ట్‌మన్ కలర్
పూర్ణా రిలీజ్
నిర్మాత: వై.వి.రావ్.
ఈ దిగువ కేంద్రాలలో విజయవంతంగా నడుస్తోంది!

పాలకొల్లు	—	లీలామహల్
నిజామాబాద్	—	రమేష్
తాడేపల్లి గూడెం	—	రేలంగి చిత్రమందిర్
తాడిపత్రి	—	చాంద్
ఆదోని	—	నిర్మల
హోస్‌పేట	—	లక్ష్మి
పాయకరావుపేట	—	సూర్యమహల్
పెద్దాపురం	—	సోమరాజు
మండపేట	—	విజయమహల్
చిలకలూరిపేట	—	నాగార్జున
నర్సరావుపేట	—	ఏంజిల్ టాకీస్
మంగళగిరి	—	వెంకటేశ్వర
నిడుబ్రోలు	—	పి. బి. "ఎస్." టాకీస్
రేపల్లె	—	కృష్ణాటాకీస్
నంద్యాల	—	రామనాథ్
గుంతకల్	—	వెంకటేశ్వర

తదుపరి చిత్రం:

ఒంగోలు	—	జయలక్ష్మి
నిడదవోలు	—	వీరభద్ర



చెఱకు, వాణిజ్యపంట. అందులో మీకొరకు డబ్బు ఉంది. దానికి మీరు ట్రాంబే సుఫల ఎరువుల సముదాయం, యూరియా ఉపయోగించినట్టయితే, దిగుబడి, యింకా ఎక్కువగా ఉంటుంది. సుఫల, ఎన్.పి.కె. ను సమపాళ్ళలో అందచేస్తూ, నేలను మరింత ఎక్కువ సారవంతం చేస్తుంది. పుష్టి కలిగించే ఉపాహార పదార్థాలైన కాల్షియం, మెగ్నీషియం, సల్ఫర్‌లనుకూడా సమకూరుస్తుంది. అధిక దిగుబడికి, గడనాణ్యతకి, చక్కెర రాబడికి, సుఫలతో మీ చెఱకుపంటను పోషించండి

చెఱకు పైరుకు కావలసింది
సుఫల 15:15:15
20:20:2

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
[ట్రాంబే యూనిట్] (కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)
5-10-173, ఫతే మైదాన్ రోడ్, హైదరాబాద్ (ఆం ప్ర.)

నేడె విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం! (10గం.20ని. ఆటతో)



నవభారత్ మూవీస్

రైతుకుటుంబం

దర్శకత్వం:
తాతినేని రామారావు
నిర్మాతలు
పి.వి. సుబ్బారావు
పి.ఎస్. ప్రకాశరావు
నిర్వహణ:
ఎ. పూర్ణచంద్రరావు
రచన: గొల్లపూడి
సంగీతం: టి చలపతిరావు
కెమెరా: పి సెల్వరాజ్
కళ: జి.వి సుబ్బారావు

లక్ష్మి ఫిలింస్

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : వేములపల్లి శ్రీకృష్ణ ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ విజయవాడ-4. R. No. 1138/57